


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 183, పేజీలు - 08

సోమవారం, డిసెంబర్ 15, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## కారు గేర్ మార్చిన కేసీఆర్

**- మరో ఉద్యమానికి సిద్ధమైన బీఆర్ఎస్**

**- రంగంలోకి కేసీఆర్! - బీఆర్ఎస్ఎల్పీ మీటింగ్‌కు కేసీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత్ రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై సమరభేరి మోగించనున్నారు. కృష్ణా గోదావరి జలాలు సహా రాష్ట్రం ఎదుర్కొంటోన్న సమస్యలపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతున్నారు. దీనికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈనెల 19వ తేదీన బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశంలో ఆయా అంశాలు చర్చకు రానున్నాయి. 19న మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్ లో ఈ భేటీ ఏర్పాటైంది. దీనికి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. కృష్ణా గోదావరి జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ విస్మరించిందని, ఫలితంగా రాష్ట్రం మరోసారి ఎడారిగా మారుతుందనేది బీఆర్ఎస్ వాదన. ప్రభుత్వం చూపిస్తోన్న ఈ నిర్లక్ష్య వైఖరి మీద బీఆర్ఎస్ చర్చించబోతోంది. గోదావరి కృష్ణా జలాలను ఏపీ కొల్లగొడుతున్నా దాన్ని అడ్డుకునే విషయంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని భావిస్తోంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. దీన్ని 45 టీఎంసీలు ఇస్తే చాలు అని రేవంత్ సర్కార్ కేంద్రం అంగీకారం తెలపడ పట్ల కేసీఆర్ మండిపడుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రం ముందు మోకరిల్లడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి రాష్ట్రానికి

2లో..

## బీజేపీ కొత్త రథ సారథిగా నితిన్ నబిన్

**- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నబిన్**

**- జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో పార్టీలో మార్పులు**

**- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవజ్ఞుడైన నేత**


న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆదివారం నాడు అగ్రస్థాయిలో ముఖ్యమైన సంస్థాగత మార్పులు చేసింది. బిహార్ మంత్రి, ఎమ్మెల్యే నితిన్ నబిన్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఓ ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపింది. దాంతో నబిన్ ప్రస్తుత పార్టీ చీఫ్ జెపి నడ్డా స్థానంలోకి రానున్నారు. ఈ ప్రకటన బీజేపీలో విస్తృతమైన సంస్థాగత మార్పులను సూచిస్తుంది. బిహార్‌లో వచ్చే ఎన్నికల్లో సొంతంగానే అధికారంలోకి రావాలన్న ప్లాన్ ఉందని బీజేపీ ఈ

2లో..



## మ్యాథ్స్ ఫార్ములాతో బండి ట్వీట్

**- A=B, B=C అయితే A=C అంటూ ఆసక్తికర ట్వీట్**



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తెలంగాణలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అఖిలేష్ యాదవ్, ఆ తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరి సమావేశాలను మ్యాథ్స్ ఫార్ములాను ఉదహరిస్తూ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెర వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు


2లో..

## అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

**- అనకాపల్లిలో 3 వేల ఎకరాల్లో బార్క్ భారీ క్యాంపస్**

**- ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపునకు సూత్రప్రాయ ఆమోదం**

**- అధునాతన రియాక్టర్ టెక్నాలజీలను బలోపేతం చేయడమే లక్ష్యం**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో మరో ప్రతిష్ఠాత్మక సంస్థ కొలువుదీరనుంది. అనకాపల్లి జిల్లాలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ నూతన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఉంది. అయితే ఈ సెంటర్‌ను విస్తరించాలని.. కొత్త ఆర్అండ్‌డీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని బార్క్ యోచిస్తోంది. కొత్త ప్రాజెక్ట్ కోసం 148.15 హెక్టార్ల భూమిని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయాన్ని పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. బార్క్ నూతన ఆర్ అండ్ డీ క్యాంపస్ ప్రతిపాదనపై డిసెంబర్ నెల మొదటి వారంలో పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ సమీక్షించింది. అనంతరం కొత్త ప్రాజెక్టుకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. వ్యూహాత్మక కారణాలతోనే బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం సమీపంలోని తూర్పు తీరంలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని

2లో..

## తెలంగాణ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాం

**- దిగ్గజ క్రీడాకారులు మెస్సీ, లూయిస్ సువారెజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- సహకరించిన అధికారులు, సిబ్బంది, అభిమానులకు ధన్యవాదాలు**

**- కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీకి సీఎం ప్రత్యేక ధన్యవాదాలు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ అంటే క్రీడలు, తెలంగాణ అంటే శ్రేష్ఠత, తెలంగాణ అంటే ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పామని ఆయన అన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "మా ఆహ్వానాన్ని మన్నించి హైదరాబాద్ నగరానికి విచ్చేసి క్రీడాభిమానులను, ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచిన ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనెల్ మెస్సీ, లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై, ఈ సాయంత్రాన్ని జీవితాంతం గుర్తుండిపోయేలా చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన నగరంలోని అధికారులు, భద్రతా

2లో..

## నెల్లూరు మేయర్ స్రవంతి రాజీనామా

**- వాట్సాప్‌లో కలెక్టర్‌కు లేఖ**



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** నెల్లూరు రాజకీయాలు వేడెక్కాయి. నెల్లూరు మేయర్ పదవిపై టీడీపీ వర్సెస్ వైసీపీ పోరు కొనసాగుతుండగా నెల్లూరు మేయర్ పదవికి పొట్లూరు స్రవంతి శనివారం రాజీనామా చేశారు. రాజీనామా విషయాన్ని ఆమె శనివారం ప్రకటించడం తెలిసిందే. ఆదివారం ఉదయం స్వయంగా జిల్లా కలెక్టరేట్‌కు రాజీనామా లేఖను అందిస్తానని పొట్లూరు స్రవంతి చెప్పారు. కానీ నెల్లూరు కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో వాట్సప్ ద్వారా నెల్లూరు మేయర్ స్రవంతి తన రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్‌కు పంపారు.

**త్వరలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం**

ఈ నెల 18న నగరపాలక సంస్థలో నెల్లూరు

2లో..

## ముంబైలో మెస్సీ మ్యాజిక్

**- వాంఖెడేలో సచిన్‌తో చారిత్రక భేటీ**

- క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో ప్రత్యేకంగా సమావేశం
- మహారాష్ట్ర ప్రభుత్వ 'మహా-దేవ' ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన సీఎం
- కోల్‌కతాకు భిన్నంగా ముంబైలో ప్రశాంతంగా ముగిసిన ఈవెంట్




ముంబై (ప్రశ్న న్యూస్) అతడు వచ్చాడు, చూశాడు, అందరి హృదయాలను గెలుచుకున్నాడు. కేవలం గంట వ్యవధిలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ముంబైని తన మాయతో కట్టిపడేశాడు. తన 'గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ముంబైలోని చారిత్రక వాంఖడే స్టేడియానికి విచ్చేసిన మెస్సీ, ఇక్కడి అభిమానులకు మరచిపోలేని అనుభూతిని పంచాడు. ఈ సందర్భంగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌తో

2లో..

## ఓట్ల దొంగ.. గద్దె దిగు

**- ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' కార్యక్రమం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి

2లో..

## రెండో విడతలోనూ కాంగ్రెస్ దే హవా

**- భారీ ఆధిక్యంలో కాంగ్రెస్ మద్దతుదారులు**

**- రెండో స్థానంలో కొనసాగుతున్న బీఆర్ఎస్**

**- గ్రామీణ ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటున్న కాంగ్రెస్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాగింది. ఈ విడతలో మొత్తం 85.76 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక జిల్లాల వారీగా చూస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 92 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే నిజామాబాద్ జిల్లాలో అయితే అతి తక్కువగా

2లో..

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది



**- హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ**

**- జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు**

**- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన

2లో..

# కారు గేర్ మార్చిన కేసీఆర్

తీవ్రమైన అన్యాయం చేయడమేనని ఆయన విమర్శిస్తోన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో, తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడిన పాపాన పోవట్లేదని, స్వయంగా ఆ పార్టీనే రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతోందని బీఆర్ఎస్ చెబుతోంది. తెలంగాణకు సాగునీటి విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని కానీ, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడికి సహకరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని గాని ఎదుర్కోవాలంటే ప్రత్యక్ష పోరాటాలే శరణ్యమని కేసీఆర్ భావిస్తున్నారు.(రెండేళ్లు గడిచినా తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా సమాజం మౌనం వహించడం సరికాదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, కృష్ణా జలాలలో 45 టీఎంసీలు ఒప్పుకోవడం పట్ల పోరు తప్పదని, రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎన్నటికీ రాజీ పడబోమని కేసీఆర్ తేల్చి చెబుతున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, ఏపీ జలదోపిడిపైన పోరాడటానికి ఓ ఉద్యమ స్వరూపానికి శ్రీకారం చుట్టనుంది బీఆర్ఎస్.

# బీజేపీ కొత్త రథ సారథిగా నితిన్ నబిన్

నియామకంతో చెప్పకనే చెప్పింది.

### బీజేపీలో కీలక మార్పులు

బీజేపీ అధిష్టానం పంకజ్ చౌదరిని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. బిహార్‌లో పీడబ్ల్యూడీ మంత్రి, కాయస్థ నాయకుడైన నితిన్ నబిన్ ప్రస్తుతం బిహార్‌లోని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మంత్రిగా పనిచేస్తున్నారు. పాట్నాలోని బంకిపూర్ నియోజకవర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

### ఎవరీ నితిన్ నబిన్..

దివంగత బీజేపీ నాయకుడు నబిన్ కిషోర్ సిన్హా కుమారుడైన నితిన్ నబిన్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి దశలోనే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బీజేపీ పాట్నా యూనిట్‌లో బలమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆయన 2000ల చివరిలో రాజకీయాల్లోకి ప్రవేశించి 2010లో తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. అప్పటి నుండి, నబిన్ బంకిపూర్ నుండి వరుసగా తిరిగి ఎన్నికయ్యారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పాలనపై దృష్టి సారించి జనాల్లో మంచి పేరు తెచ్చుకున్నారు.

### బిహార్ రాజకీయాల్లో తనదైన ముద్ర..

ఎన్నికల్లో కీలకమైన బిహార్ బీజేపీ యువజన విభాగం బాధ్యతల్ని నిర్వహించారు. నితిన్ నబిన్ ఇటీవల కాలంలో బీజేపీ యువజన విభాగం, యువ మోర్చాతో విస్తృతంగా పనిచేశారు. అనేక సంస్థాగత, ఎన్నికలకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించారు. వీటిలో ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల నియామకాలు ఉన్నాయి. ఇక్కడ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వచ్చింది.
జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని చేపట్టిన అతి పిన్న వయస్కులలో ఒకరైన నితిన్ నబిన్, పరిపాలనా అనుభవం, సంస్థాగత బలం రెండింటి కలయికగా పార్టీలో భావిస్తారు. సీనియర్ నాయకులు ఆయన పాలనా రికార్డు, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంటారు. బిహార్ మంత్రిగా ఉన్న నితిన్ నబిన్‌కు బీజేపీ ఒక ముఖ్యమైన బాధ్యతను అప్పగించింది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించారనే వార్త రాగానే, పట్నాలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు మొదలయ్యాయి. కార్యకర్తలు భారీగా బాణాసంచా కాల్చి, డప్పుల మోతతో డ్యాన్స్ చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నారు.

### బిహార్‌కు దక్కిన గౌరవం

ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ఒకరికొకరు లడ్డూలు, మిఠాయిలు పంచుకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పరిశ్రమల శాఖ మంత్రి డా. దిలీప్ జైస్వాల్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన ఘన విజయం కారణంగా బిహార్‌కు ఈ గిఫ్ట్ లభించిందని అన్నారు. రాష్ట్రానికి ఇది చాలా గర్వకారణమని, బిహార్ నుండి ఒక నాయకుడిని జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

# తెలంగాణ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాం

సిబ్బంది, నిర్వాహకులు, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. వచ్చిన అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం అందించడంలో క్రమశిక్షణతో వ్యవహరించిన క్రీడాభిమానులకు, ప్రజలకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ సత్తాను ప్రపంచానికి చూపించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

భావిస్తోంది. సైట్ సెలక్షన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఈ స్థలాన్ని ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు బార్క్ ప్రాజెక్ట్ కోసం అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే 3 వేల ఎకరాల రెవెన్యూ భూమిని సేకరించారు. అయితే తాజాగా కోరిన148.15 హెక్టార్ల అటవీ భూమి సేకరించిన ప్రాంతం పక్కనే ఉంది. అలాగే ప్రాజెక్ట్ స్థలం తీరప్రాంతం మధ్య ఉందని నిపుణుల కమిటీ వెల్లడించింది. మరోవైపు బార్క్ నూతన రీసెర్చ్ అండ్ క్యాంపస్ నిర్మాణంలో భాగంగా కాంపౌండ్ వాల్, పంప్ హౌస్, వాచ్ టవర్లు, జోనల్ సెక్యూరిటీ ఫెన్సింగ్, పెట్రోలింగ్ రోడ్లు, డ్రెయిన్లు, సర్వీస్ లైన్లు వంటివి నిర్మించనున్నారు. ఈ కేంద్రం ద్వారా అణురంగంలో పరిశోధనలు చేయనున్నారు. ఇంధన భద్రత, ఆరోగ్యం, వ్యవసాయం, నీరు, ఇతర వ్యూహాత్మక రంగాలకు సంబంధించిన అప్లికేషన్ల కోసం పరిశోధనలు చేపట్టనున్నారు. మరోవైపు బార్క్ ప్రాజెక్టుకు సంబంధం లేని ఏ కార్యకలాపాల కోసం కూడా కేటాయించిన అటవీ ప్రాంతంలో ఎటువంటి మార్పులు అనుమతించమని నిపుణుల కమిటీ తెలిపింది. ఈ నేపథ్యంలో బార్క్ ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ ప్రతిపాదనలను ఏపీ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేదీ చూడాల్సి ఉంది.

# మ్యాథ్స్ ఫార్ములాతో బండి ట్వీట్

ఒకటే అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికి మరొకరు బీ టీమ్‌గా పనిచేస్తున్నాయని బండి సంజయ్ ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ బహిరంగంగా ప్రత్యర్థి అని చెప్పినా, ఢిల్లీలో అదే వ్యవస్థలో భాగమైన వారితో చేతులు కలుపుతున్నారని విమర్శించారు.

రేవంత్ రెడ్డి, కేటీఆర్‌లతో అఖిలేష్ యాదవ్ భేటీల నేపథ్యంలో ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. A అనేది.. Bకి దగ్గరగా.., B అనేది Cకి దగ్గరగా ఉంటే.. A, C లు ఎక్కడ ఉంటాయో తెలుసుకోవడానికి సమీకరణాలు అవసరం లేదని ఉదాహరణగా చూపిస్తూ ట్వీట్ చేశారు. ఈ ఉదాహరణతో ఎవరు ఎవరి బీ టీమ్‌గా పనిచేస్తున్నారో అందరికీ తెలుసని పరోక్షంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను పార్టీలపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు.

వ్యవస్థను వ్యతిరేకిస్తున్నాను అని చెప్పుకునే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదే వ్యవస్థలో భాగమైన వారితో మరీ ముఖ్యంగా ఢిల్లీలో తరచుగా చేతులు కలుపుతూనే ఉన్నారని బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగ ప్రసంగాల్లో బీఆర్ఎస్‌ను తమ ప్రత్యర్థిగా చూపిస్తున్నప్పటికీ తెర వెనుక, మూసిన గదుల్లో మాత్రం ఇద్దరూ ఒకటేనని ఎద్దేవా చేశారు. ఒకే సర్కిల్, ఒకే సౌకర్యం కెమెరాల ముందు మాత్రం ప్రత్యర్థులుగా ప్రసంగాలు అంటూ బండి సంజయ్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్‌లతో సమావేశమైన ఫోటోలను అఖిలేష్ యాదవ్ తన ట్విటర్ పేజీలో పోస్ట్ చేయగా ఆ పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ ఆ ఆరోపణలు గుప్పించారు. ఈ మ్యాథమెటిక్స్ ఫార్ములాను ఉపయోగించి కాంగ్రెస్–బీఆర్ఎస్ రాజకీయ మైత్రిని ఎత్తిచూపే ప్రయత్నం చేశారని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఓట్ల దొంగ.. గద్దె దిగు

నరేంద్ర మోదీ–ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు. “అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం” అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు. బీహార్‌లో జరిగిన ‘ఓటర్ అధికార్ యాత్ర’తో ప్రారంభమైన ‘ఓట్ల చోరీ’ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది.
గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

# నెల్లూరు మేయర్ స్రవంతి రాజీనామా

మేయర్ పై అవిశ్వాస తీర్మాన సమావేశం జరగనుంది. ఈ క్రమంలో మేయర్ పదవికి పొట్లూరు స్రవంతి రాజీనామా చేశారు. అయితే నేరుగా కలిసి రాజీనామా లేఖ ఇవ్వకుండా వాట్సప్ ద్వారా పంపడంతో జిల్లా కలెక్టర్ నెల్లూరు మేయర్ రాజీనామా లేఖను ఆమోదిస్తారా లేదా అని జిల్లాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 54 మంది కార్పొరేటర్ స్థానాలున్నాయి. గత ఎన్నికల్లో మొత్తం వైసీపీ నేతలు కార్పొరేటర్లుగా విజయం సాధించారు. వీరిలో ఒకరు రాజీనామా చేయగా, మిగిలిన 53 మందిలో ఏకంగా 42 మంది గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలు తర్వాత కూటమిలోని తెలుగుదేశం పార్టీలో చేరారు. మేయర్ స్రవంతితో కలిపి కేవలం 9 మంది మాత్రమే వైసీపీ బలం. డిసెంబర్ 18న మేయర్ పై అవిశ్వాస తీర్మానంతో పదవి కోల్పోయే అవకాశం ఉండటంతో వైసీపీ నేత స్రవంతి మేయర్ పదవికి రాజీనామా చేశారు. మరో నాలుగు రోజుల్లో నెల్లూరు మేయర్ పదవికి ఎన్నిక జరగనుంది. టీడీపీకి సంఖ్యా బలం ఉండటంతో అధిష్టానం నిర్ణయించే వారికి నెల్లూరు మేయర్ పదవి దక్కుతుంది.

### కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సపోర్టుతో మేయర్ పదవి..

స్రవంతి భర్త జయవర్ధన్ విద్యార్థి నాయకుడిగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు జయవర్ధన్. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ గెలుపులో తనవంతు పాత్ర పోషంచారు జయవర్ధన్. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులు కావడం వీరికి ప్లస్ అయిది. పోలింగ్ ఎదుర్కోకుండానే స్రవంతి ఏకగ్రీవంగా గెలుపొందారు. తరువాత నెల్లూరు మేయర్ పీఠం కైవసం చేసుకుంటున్నారు. కానీ సార్వత్రిక ఎన్నికల తరువాత నెల్లూరు పాలిటిక్స్ మారాయి. వైసీపీ నుంచి 42 మంది టీడీపీలో చేరగా స్రవంతి మేయర్ పదవి కోల్పోయారు.

# ముంబైలో మెస్సీ మ్యాజిక్

మెస్సీ సమావేశం కావడం ఈ పర్యటనకే హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పలువురు భారత ఫుట్‌బాల్ క్రీడాకారులు, సినీ తారలు, ప్రముఖులతో మెస్సీ ముచ్చటించాడు. సాయంత్రం 5:30 గంటలకు స్టేడియంలోకి అడుగుపెట్టిన మెస్సీ, సరిగ్గా గంట తర్వాత తిరిగి వెళ్లేసరికి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కోల్‌కతాలో కేవలం పదిహేను నిమిషాల పాటు కనిపించి తీవ్ర నిరాశకు గురిచేసిన అనుభవానికి ఇది పూర్తిగా భిన్నం. కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం, అల్లర్ల కారణంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కతా, హైదరాబాద్‌ల తర్వాత ముంబైలో పర్యటించిన మెస్సీ, ఇక్కడే అభిమానులతో ఎక్కువ సమయం గడిపాడు. ఈ కార్యక్రమంలో భాగంగా మెస్సీ, సచిన్ టెండూల్కర్‌తో తన అనువాదకురాలి సహాయంతో ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ సందర్భంగా సచిన్ తన సంతకంతో కూడిన భారత జట్టు జెర్సీని మెస్సీకి బహూకరించాడు. తన జెర్సీ నంబర్ 10ని చూపిస్తూ, ఇద్దరి జెర్సీ నంబర్ ఒకటే కావడంపై ఆనందం వ్యక్తం చేశాడు. సాకర్ లో మెస్సీ జెర్సీ నెంబరు కూడా 10 కావడం విశేషం. అనంతరం సచిన్ మొదట మరాఠీలో, తర్వాత ఇంగ్లీష్‌లో ప్రసంగించాడు. వాంఖడేలో తన మరపురాని జ్ఞాపకాలలో మెస్సీతో సమావేశం కూడా ఒకటిగా నిలిచిపోతుందని అన్నాడు. ఆ సమయంలో స్టేడియంలోని అభిమానులు “మెస్సీ, సచిన్, సువారెజ్” అంటూ చేసిన నినాదాలు మార్మోగాయి. మెస్సీతో పాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ వేదికపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ‘ప్రాజెక్ట్ మహా–దేవ’ను అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని పాఠశాల స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులకు అండగా నిలిచి, వారి కలలను సాకారం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఈ ప్రాజెక్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ వివరాలను మెస్సీకి వివరించి, భవిష్యత్తులో ఇక్కడి నుంచే మెస్సీ లాంటి దిగ్గజాలు పుట్టుకురావాలని ఆకాంక్షించారు. ప్రాథమికంగా 16 మంది క్రీడాకారులను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారు. నిజానికి షెడ్యూల్ కంటే అరగంట ఆలస్యంగా వాంఖడేకు చేరుకున్న మెస్సీ, చాలా ఉత్సాహంగా కనిపించాడు. స్టేడియంలోకి అడుగుపెట్టే సమయానికి ఇండియా ఎలెవన్, మిత్రా ఎలెవన్ మధ్య సెలబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతోంది. సునీల్ ఛెత్రి, రాహుల్ భేకే, మహిళా స్టార్ బాలా దేవి వంటి క్రీడాకారులు ఈ మ్యాచ్‌లో పాల్గొన్నారు. మెస్సీ ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, ఫోటోలకు ఫోజులిచ్చాడు. అనంతరం స్టేడియం చుట్టూ తిరుగుతూ, తన జ్ఞాపికలుగా అభిమానుల వైపు ఫుట్‌బాల్స్‌ను తన్నాడు. ‘మహా–దేవ’ ప్రాజెక్ట్‌లోని చిన్నారులతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. వేదికపైకి చేరుకున్న మెస్సీని సీఎం ఫడ్నవీస్, ఆయన భార్య స్వాగతించారు. అనంతరం బాలీవుడ్ తారలు టైగర్ ష్రాఫ్, అజయ్ దేవగణ్, డినో మోరియాలతో కలిసి ఫోటోలు దిగాడు. సచిన్‌తో సుదీర్ఘంగా ముచ్చటించిన తర్వాత, మెస్సీ తన పర్యటనలో భాగంగా ఇతర కార్యక్రమాలకు హాజరయ్యేందుకు స్టేడియం నుంచి బయలుదేరాడు.

# రెండో విడతలోనూ కాంగ్రెస్ దే హవా

అంటే 76 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఇప్పటివరకూ పోలింగ్ ఫలితాలను చూస్తే అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. మొత్తం స్థానాలు 4,332 కాగా ఇప్పటివరకు ఫలితాలు ప్రకటించినవి 3,701 స్థానాలు. ఈ ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 1900 లకు పైగా స్థానాల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ మద్దతుదారులు 1000కు పైగా స్థానాల్లో గెలుపొందారు. ఇక బీజేపీ 217 సీట్లలో విజయం సాధించింది. అలాగే ఇతరులు 548 స్థానాల్లో విజయం సాధించారు. అయితే కేటీఆర్, హరీశ్ రావు సొంత నియోజకవర్గాలైన సిరిసిల్ల, సిద్దిపేటలో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 415 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 3,911 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు అధికారులు. మరోవైపు కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత, కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులతో ఉప సర్పంచ్ కు సంబంధించిన ఎన్నికను వెంటనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయి తేనే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినట్టుగా భావించాలి. ఇక పంచాయతీ ఎన్నికల ఫలితాలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు రెండో విడతలోనూ అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే గెలిచారని అన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు సమిష్టిగా కష్టపడ్డారని తెలిపారు. గ్రామీణ ఓటర్లు ప్రభుత్వ పాలనపై నమ్మకం ఉంచారని అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా సర్కారు ముందుకు సాగుతోందని అన్నారు. మరోవైపు సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక ఓ అభ్యర్థి మృతి చెందిన ఘటన నల్గొండ జిల్లా మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో జరిగింది. బీఆర్ఎస్ అభ్యర్థి చిన్నగోని కాటంరాజు 251 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు . దీంతో గుండెపోటుతో ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఫలితాల సరళిని బట్టి గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంటోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతుండటంతో, తుది ఫలితాలు వెలువడటానికి మరికొంత సమయం పట్టనుంది. పూర్తి ఫలితాలపై రాత్రికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది

దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట–ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# వారిని గెలిపిస్తే మెడలు పట్టి బయటకు గెంటేస్తా..
# కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి బెదిరింపులు



రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు బరితెగిస్తున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడమే కాకుండా బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే పలువురు అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వార్నింగ్‌లు ఇవ్వగా.. తాజాగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేయొద్దని ప్రజలను బహిరంగంగా హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధిలో జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చెప్పినోళ్లను కాకుండా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వారిని నా క్యాంప్ ఆఫీసులోకి రాకుండా మెడ పట్టి గెంటేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ తరఫున ఒక్క వార్డు మెంబర్ గెలిచినా కూడా అభివృద్ధి పనుల కోసం నా దగ్గరికే రావాలని.. అప్పుడు వారిని తన క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు మెడపట్టి గెంటేస్తానని హెచ్చరించారు. మీ గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేయనని వార్నింగ్ ఇచ్చారు. మేఘా రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి.

## జనగామ ఎమ్మెల్యే పల్లా ఇలాకాలో
# బీఆర్ఎస్ మద్దతుదారుల హవా



జనగామ : జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజక వర్గంలో బీఆర్ఎస్ మద్దతుదారులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించారు. జనగామ మండలం యశ్వంతపూర్ గ్రామ సర్పంచ్‌గా బీఆర్ఎస్ బలపరిచిన బోళ్ల సంపత్ యాదవ్ గెలుపొందారు. బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ సర్పంచ్‌గా బీఆర్ఎస్ బలపరిచిన పెరబోయిన కళ్యాణి పరుశరాములు ఘన విజయం సాధించారు. జనగామ మండలం ఎల్లం గ్రామ సర్పంచ్‌గా దేవునూరి సతీష్, పసరమడ్లలో బీఆర్ఎస్ మద్దతుదారులు భారీ మెజార్టీతో గెలుపొందారు. బచ్చన్నపేట మండలం గంగాపూర్ గ్రామంలో భాస్కర్ రెడ్డి , బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్‌లో బీఆర్ఎస్ , దబ్బగుంటపల్లిలో చంద్రకళ , నాగిరెడ్డిపల్లిలో రవి గెలుపొందారు. జనగామ మండలం సిద్దెంకి సర్పంచ్‌గా బీఆర్ఎస్ మద్దతుదారుడు మడిపల్లి సుధాకర్ గౌడ్ గెలిచారు.

## స్కూల్‌కు రివాల్వర్ తెచ్చిన విద్యార్థి..
# ప్రధానోపాధ్యాయుడిని బెదిరింపు




భువనేశ్వర్: ఒక విద్యార్థి స్కూల్‌కు రివాల్వర్ తెచ్చాడు. తనను తిట్టిన ప్రధానోపాధ్యాయుడ్ని ఆ గన్‌తో బెదిరించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొరువాలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 14 ఏళ్ల బాలుడు 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం దేశీయ రివాల్వర్‌ను స్కూల్‌కు తీసుకువచ్చాడు. క్లాస్‌రూమ్‌లో తనను తిట్టిన ప్రధానోపాధ్యాయుడు, టీచర్లను ఆ గన్‌తో బెదిరించాడు. ఈ సంఘటనతో వారు షాక్ అయ్యారు. కాగా, హెడ్‌మాస్టార్ దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ స్కూల్‌కు చేరుకున్నారు. మైనర్ బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. దేశీయ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ బాలుడ్ని జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పర్చిన తర్వాత స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఆ తుపాకీ బాలుడికి ఎలా వచ్చింది అన్నదానిపై అతడి తల్లిదండ్రులు, బంధువులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## యూపీ బీజేపీ అధ్యక్షుడిగా..
# కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి



యూపీ బీజేపీ అధ్యక్షుడిగా.. కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి లక్నో: కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేష్ పాఠక్ సమక్షంలో ఈ మేరకు ఆదివారం వెల్లడించారు. పంకజ్ చౌదరికి ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని పియూష్ గోయల్ అందజేశారు. కాగా, కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి శనివారం ఈ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. పోటీలో ఉన్న ఏకైక అభ్యర్థి ఆయనే కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఉత్తరప్రదేశ్ బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి తన వారసుడికి పార్టీ జెండాను అందజేశారు. మరోవైపు బీజేపీ కొత్తగా ఎన్నుకున్న 120 మంది జాతీయ కౌన్సిల్ సభ్యుల పేర్లను కూడా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. వీరిలో ప్రధాని మోదీ కూడా ఉన్నారు. వారణాసికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తుండగా, సీఎం యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి, కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్‌రాజ్ నుంచి, బ్రజేష్ పాఠక్ ఉన్నావ్ నుంచి బీజేపీ జాతీయ కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా..
# బీహార్ మంత్రి నితిన్ నబిన్



న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను ఆ పార్టీ నియమించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారం జారీ చేసిన అధికారిక ఉత్తర్వులో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన నియామకాన్ని పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదించినట్లు పేర్కొన్నారు. నితిన్ నబిన్ పదోన్నతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. పార్టీలో ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్న అంకితభావంతో కూడిన కార్యకర్తగా ఆయనను అభివర్ణించారు. కాగా, నితిన్ నబిన్ ప్రస్తుతం సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నారు. ఐదుసార్లు బీహార్ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన కాయస్థ వర్గానికి చెందినవారు. ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానాన్ని నితిన్ నబిన్ భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది.



# కాళ్లపై ఇలాంటి చారలు కనిపిస్తున్నాయా..

మారిన జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఇటీవల చాలామందిని వేధిస్తున్న సమస్య వెరికోస్ వెయిన్స్. కాళ్లలో సిరలు ఉబ్బి, నరాలు మెలికలు తిరుగుతున్నట్లు కనిపించడం ఈ సమస్య ప్రధాన లక్షణం. దీన్ని ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి ఈ వ్యాధి ఎవరికి ఎక్కువగా వస్తుంది? దీనికి పరిష్కారం ఉందా? కాళ్లలో ఉబ్బిన సిరలు (వెరికోస్ వెయిన్స్) సమస్య ఇటీవల చాలామందిలో కనిపిస్తుంది. సిరల గోడలు బలహీనపడటం, వాటిలోని కవాటాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రక్తం గుండె వైపు వెళ్లక, కాళ్లలోనే నిలిచిపోతుంది. దీనివల్ల సిరలు ఉబ్బి, మెలికలు తిరుగుతాయి. 30 ఏళ్లు దాటిన వారిలో ఇది తరచు కనిపిస్తుంది. 50 ఏళ్లు పైబడిన వారిలో ఈ సమస్య మరింత ఎక్కువ. పురుషుల కంటే మహిళల్లో వెరికోస్ వెయిన్స్ వచ్చే అవకాశాలు అధికం. గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు, రుతుక్రమం, రుతువిరతి దీనికి కారణం. మహిళల హార్మోన్లు సిరల గోడలను సడలిస్తాయి. నర్సులు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీసులు, సెక్యూరిటీ గార్డులు ఇలా ఎక్కువ సమయం నిలబడి పనిచేసేవారి కాళ్లలో రక్తం నిలిచిపోయి, సిరలపై ఒత్తిడి పెరుగుతుంది. వంశపారంపర్యంగా ఈ సమస్య వచ్చే అవకాశం 10 శాతం ఉంటుంది. అధిక బరువు వల్ల కాళ్ల సిరలపై ఒత్తిడి పెరుగుతుంది. అవును, వెరికోస్ వెయిన్స్ కు పరిష్కారం ఉంది. ఇది పూర్తిగా నయం కాకపోయినా, లక్షణాలు తగ్గించి, సమస్య తీవ్రం కాకుండా చూడవచ్చు. చికిత్సా విధానాలు వ్యాధి తీవ్రత బట్టి మారుతాయి.వ్యాయామం: క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. నడక, సైక్లింగ్, ఈత వంటివి మంచివి. రోజుకు కనీసం 30 నిమిషాలు నడవండి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.ం

ఆరోగ్యకరమైన బరువు: అధిక బరువు తగ్గించుకుంటే సిరలపై ఒత్తిడి తగ్గుతుంది. కాళ్లు పైకెత్తడం: విశ్రాంతి తీసుకునేటప్పుడు కాళ్లను గుండె స్థాయి కన్నా కొద్దిగా పైకి ఉంచండి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కంప్రెషన్ సాక్స్: కంప్రెషన్ మేజోళ్లు ధరిస్తే సిరలు కుదించుకుపోయి, రక్త ప్రవాహానికి సాయపడతాయి. వ్యాధి మరింత తీవ్రం కాకుండా ఇది నిరోధిస్తుంది.ఆహారం: అధిక పీచుపదార్థాలు, తక్కువ సోడియం ఉన్న ఆహారం తీసుకోండి. మలబద్ధకం తగ్గుతుంది. సిరలపై ఒత్తిడి తగ్గుతుంది. ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు మానుకోండి.

# కాకరకాయలో బోలెడు పోషకాలు..



కాకరకాయ అనగానే చాలా మంది మోహం చాటేస్తారు. చేదుగా ఉంటుందని పక్కనపెడుతుంటారు. కానీ ఉన్న పోషకాల విలువ తెలిస్తే మాత్రం ఔరా అనాల్సిందే. కాకరకాయ తింటే మధుమేహం కంట్రోల్ అవుతుందని అందరికీ తెలుసు. అయితే ఇదే కాకుండా ఎన్నో లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు, పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాకరకాయలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను దూరం చేయడంలో కాకరకాయ మంచి ప్రయోజనాలు అందిస్తుంది. కాలేయాన్ని డీటాక్స్ చేసి.. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. కాకరకాయలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడానికి, మొత్తం రోగనిరోధక పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు కూడా తమ డైట్‌లో కాకరకాయను తరచూగా తీసుకోవచ్చు. కేలరీ తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాకరకాయలోని యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు పింపుల్స్, ఎగ్జిమాను దూరం చేసి స్కిన్ హెల్త్‌ని మెరుగుపరుస్తాయి. కాకరకాయలోని యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు పింపుల్స్, ఎగ్జిమాను దూరం చేసి స్కిన్ హెల్త్‌ని మెరుగుపరుస్తాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కంటి చూపును మెరుగుపరిచే లక్షణాలు దీనిలో ఉన్నాయి. వృద్ధాప్య సమయంలో వచ్చే సమస్యలు దూరమవుతాయి. కాకరకాయల్లోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను కంట్రోల్ చేస్తాయి. వీటిలో పొటాషియం, ఐరన్ వంటి ఇతర ముఖ్యమైన ఖనిజాలు కూడా ఉంటాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఏ, సి విటమిన్లు, జింక్, బయోటిన్ వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మెరిసేలా చేస్తాయి. కాకరకాయలోని విటమిన్ సి, ఇతర చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. కాకరకాయ కాలేయాన్ని శుభ్రపరచడానికి, విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# పురుగులున్నాయని

## మేడిపండును దూరం పెడుతున్నారా..?



మేడిపండు చూడు..మేలమై ఉండు..పొట్ట విప్పి చూడు పురుగులుండు.. ఈ వేమన శతకం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఈ పద్యంలోని మేడి పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, పొట్టనిండా పరుగులే నిండివుంటాయి. కానీ, ఈ పండును ఒక సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. ఇది ఈ లక్షణాలన్నింటినీ తొలగిస్తుంది. మీ జీర్ణక్రియను చక్కగా ఉంచుతుంది.

# భలే పవర్‌ఫుల్ ఆకులు

## ఇలా తిన్నారంటే ఆ సమస్యలన్నీ పరార్



ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా పరిగణిస్తారు. కొత్తిమీర ఆహార రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జ్యూస్‌లా, కూరల్లోనూ వేసుకుని తీసుకోవచ్చు. కొత్తిమీర ఆకులు ఏ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వంటగదిలో అనేక రకాల ఆకుకూరలు ఉంటాయి. కానీ వాటిలో అత్యంత ప్రత్యేకమైనది 'కొత్తిమీర'. అది పప్పు అయినా, కూర అయినా, రైతా అయినా, చట్నీ అయినా, కొత్తిమీర ఆకులు ప్రతి ఆహారం రుచితోపాటు వాసనను పెంచుతాయి. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా, మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో దాగి ఉన్న పోషకాలు మన ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా కూడా పరిగణిస్తారు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య వ్యవస్థలలో ఉపయోగిస్తారు. ఆధునిక కాలంలో కూడా దాని ప్రాముఖ్యత తగ్గలేదు. ఖూ ఖీణూ, యూరప్‌లోని ఆహార భద్రతా సంస్థలు కొత్తిమీరను సురక్షితమైన, ఉపయోగకరమైన ఆహారంగా అంగీకరించాయి. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు కనిపిస్తాయి. వాటిలో కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైన విటమిన్లు %ూ, జ, ఖ% ఉంటాయి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో కనిపిస్తాయి. ఈ మూలకాలు శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, వ్యాధుల నుంచి రక్షించడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు తాగడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. పేగులను శుభ్రపరుస్తుంది.

# గోల్డెన్ వాటర్..

## అమృతం కన్నా పవర్‌ఫుల్..



ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి. ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏమిటి.. ఆరోగ్యకరమైన పదార్థాలను ఎలా తీసుకోవాలి.. అనే దానిపై తరచూ సందేహం ఏర్పడుతుంటుంది.. అయితే.. తేలికైన పానీయాలు, ఆహారం అన్ని ఆరోగ్యానికి మంచివేనని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. ప్రకృతి ప్రసాదించిన మొక్కలు, సహజ పదార్థాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి.. అలాగే.. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఈ కథనంలో పసుపు నీరు ప్రయోజనాలు ఏంటి..? ఖాళీ కడుపుతో తీసుకుంటే.. శరీరానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుంది..? పసుపు అనేది భారతీయ వంటశాలలలో ఉపయోగించే ఒక సాధారణమైన పదార్థంగా భావిస్తారు.. కానీ పసుపు చాలా శక్తివంతమైన మసాలా దినుసు.. దీనిలో ఉండే కర్కుమిన్ శాస్త్రీయంగా యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధక శక్తిని పెంచేదిగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పసుపును ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకుంటే, దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదం – సైన్స్ రెండూ పసుపు నీరు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని ధృవీకరిస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ ఆయుర్వేద విభాగంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.పి. పరాశర్.. దీని గురించి ప్రయోజనాలతోపాటు.. ఎన్నో విషయాలను చెప్పారు. గోరువెచ్చని పసుపు నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. జీవక్రియను చురుగ్గా ఉంచుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల మీరు రోజంతా తేలికగా ఉన్నట్లు అనిపిస్తుంది. పసుపులో ఉండే లక్షణాలు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తాయి.. ఇది ఆహారాన్ని త్వరగా, సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రేగులను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది.

# మధుమేహం బాధితులు

## తేనె తింటే ఏమౌతుందో తెలుసా..?



షుగర్ కంటే కూడా తేనె తియ్యగా ఉంటుంది. కానీ, చక్కెరలో కంటే తేనెలో ఆయుర్వేద గుణాలు మెండుగా ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తేనెలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. తేనెలో రోగనిరోధక శక్తి ఉన్నప్పటికీ ఇందులో చక్కెరలు అధికంగా ఉంటాయి.. తేనెలో ఉండే గ్లైసెమిక్ ఇండెక్స్ చక్కెర కంటే తక్కువ స్థాయిలో ఉంటుంది. కానీ ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. కాబట్టి తేనె విషయంలో జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. దగ్గుతో ఇబ్బంది పడుతున్న వారికి తేనె తినిపిస్తే ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కనిపిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. సాధారణంగా చక్కెరను ఉపయోగించే చోట తేనెను తక్కువ మొత్తంలో ఉపయోగించవచ్చు. కానీ, తేనె తీసుకునే ముందు, మీరు మీ వైద్యుడిని సంప్రదించడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. లేదంటే, ఒక రోజుకు ఒక టీస్పూన్ కంటే ఎక్కువ తేనె తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. తేనెలో ఐరన్, కాల్షియంతో పాటు ఇతర పోషకాలు కూడా ఉంటాయి. అయితే బ్యాలెన్స్‌డ్ డైట్‌లో చక్కెర కంటే తేనె వాడటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ, మధుమేహం బాధితుల్లో తేనె, చక్కెర రెండూ చేటు చేస్తాయి. వీటిని డైట్‌లో చేర్చుకుంటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. తేనె చక్కెర కంటే తియ్యగా ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. కాబట్టి, షుగర్ బాధితులు దీనిని తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తేనెలోని చక్కెరలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి, మధుమేహులు తేనె తీసుకోవడం మానుకోవాలి.

# ఖాళీ కడుపుతో
## ఈ రెండు కలిపి తీసుకుంటే..?



ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలలో నానబెట్టిన ఖర్జూరాలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శక్తిని అందించడమే కాకుండా రక్తహీనత, జీర్ణ సమస్యలు, శారీరక బలహీనత వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖర్జూరం, పాలు కలిపిన ఈ మిశ్రమం సహజ ఆరోగ్య డ్రింక్ గా నిలుస్తుంది. రోజును ఆరోగ్యంగా ప్రారంభించాలనుకునే వారు ఖర్జూరాలను పాలలో నానబెట్టి తీసుకోవడం ఒక మంచి పద్ధతి. ఇది శరీరానికి కావాల్సిన శక్తిని ఇవ్వడంతో పాటు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది. ఖర్జూరాలు సహజ చక్కెరలతో పాటు ముఖ్యమైన ఖనిజాలుగా ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియంలను కలిగి ఉండటం వల్ల ఇవి ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఐరన్ తక్కువగా ఉండే వారికి ఖర్జూరాలు మంచి సహాయకారి. ఖాళీ కడుపుతో ఖర్జూరాలను తీసుకోవడం వల్ల రక్తహీనతను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడే మహిళలు దీని వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. పాలతో కలిపి తినడం వల్ల శక్తి మరింతగా పెరుగుతుంది. దీనిలోని ప్రొటీన్లు శరీర కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. నానబెట్టిన ఖర్జూరాలు తక్కువ గాఢత ఉన్న చక్కెరలతో పాటు మంచి ఫైబర్ ను కూడా అందిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. దీనిలో ఉండే కరిగే ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఖర్జూరాలలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన మూలకాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంలో ముఖ్యమైనవి. పాలలో ఉండే ప్రొటీన్లు, కాల్షియం కూడా ఎముకల బలానికి తోడ్పడతాయి. ఈ రెండు కలిసినప్పుడు శక్తిని ఇచ్చే పవర్ కాంబినేషన్ గా మారుతాయి. ఖర్జూరాల్లో సహజ చక్కెరలు ఉన్నా.. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. వీరు తమ రోజువారీ షుగర్ లెవెల్స్ ను గమనిస్తూ పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే పాలతో తీసుకునే ముందు లాక్టోస్ ఇంటోలరెన్స్ ఉన్నవారా అనే విషయం కూడా తెలుసుకోవాలి. ఎందుకంటే కొందరి వ్యక్తులకు పాలు జీర్ణ సమస్యలు కలిగించవచ్చు.

# నిద్రించేటప్పుడు మెడ కింద
## దిండ్లు పెట్టుకునే అలవాటు ఉందా?



శరీరానికి సరైన దిండును ఎంచుకోవడం ముఖ్యం. సరైన దిండు దొరకకపోతే తలకు మద్దతు లభించదు లేదా తల క్రిందికి వంగిపోవచ్చు. దీని వలన మెడ నొప్పి, తల తిరగడం, పై అవయవాలలో నొప్పి, తిమ్మిరి కూడా సంభవించవచ్చు. మంచి నిద్ర ఎవరికి ఉండదు? మనం పడుకోగానే మన శరీరానికి ఓదార్పునివ్వడానికి మెడ కింద ఒక దిండు పెట్టుకుంటాము. చాలా మంది తమ మెడ కింద ఒకటి కంటే ఎక్కువ దిండులు పెట్టుకుంటారు. కానీ ఇలా చేయడం ప్రమాదకరం. నిద్రపోయేటప్పుడు దిండు ఎంత ముఖ్యమో, దానిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరానికి సరైన దిండును ఎంచుకోవడం ముఖ్యం. సరైన దిండు దొరకకపోతే తలకు మద్దతు లభించదు లేదా తల క్రిందికి వంగిపోవచ్చు. దీని వలన మెడ నొప్పి, తల తిరగడం, పై అవయవాలలో నొప్పి, తిమ్మిరి కూడా సంభవించవచ్చు. గర్భాశయ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి దిండును ఉపయోగించడం ముఖ్యం. సరిగ్గా సరిపోని లేదా మందమైన దిండ్లు మెడ, వెన్నెముక సమస్యలను కలిగిస్తాయి. అలాగే, దుమ్ము కణాలు, అలెర్జీ కారకాలు లేదా ఫంగస్ కూడా వాటిలో పేరుకుపోవచ్చు. ఇది అలెర్జీలు, ఉబ్బసం లేదా శ్వాసకోశ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. దీనిని నివారించడానికి శరీరం సహజ ఆకృతి ప్రకారం మెడ, వెన్నెముకకు సరైన మద్దతు ఇచ్చే దిండును ఎంచుకోవడం చాలా ముఖ్యం. మెమరీ ఫోమ్, లేటెక్స్, ఫెదర్ దిండ్లు ప్రసిద్ధ ఎంపికలు. ఇవి వివిధ రకాల శరీర సమస్యలను తీరుస్తాయి. దిండును కొనుగోలు చేసే ముందు దాని సౌకర్యాన్ని పరీక్షించడం చాలా ముఖ్యం తద్వారా అది శరీరానికి అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోవాలి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల వెన్నెముక అమరిక సరిగ్గా ఉంటుంది. అంటే, వెన్నెముక సహజంగా నిటారుగా ఉంటుంది. ఇలా నిద్రపోవడం కడుపు మీద పడుకునే వారికి మంచిది. మెడ కింద మందపాటి దిండు ఉంచినప్పుడు వెన్నెముక ఒత్తిడికి గురవుతుంది. దీనివల్ల మెడ నొప్పితో పాటు ఇతర సమస్యలు కూడా వస్తాయి. అందుకే మీరు దిండు లేకుండా నిద్రపోతే మెడ, వెన్నునొప్పి తగ్గుతుంది. దిండును తొలగించడం వల్ల మెడపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మీరు మీ శరీరాన్ని వంచి నిద్రపోయి, దిండును ఉపయోగించకపోతే అప్పుడు సమస్య ఉండవచ్చు. మీకు ఒత్తిడి అనిపించవచ్చు. తల వెన్నెముకకు అనుగుణంగా ఉంచడానికి మద్దతు అవసరం. మద్దతు లేకపోవడం వల్ల మెడ, భుజాలలో దృఢత్వం లేదా నొప్పి వస్తుంది. దీని కారణంగా, ఒక వ్యక్తి భుజాలు, మెడలో తీవ్రమైన నొప్పితో మేల్కొనవలసి రావచ్చు.

# ఈ ఒక్క విటమిన్‌తో
# ఆడవారిలో గుండెపోటుకు చెక్..?



ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు వృద్ధ మహిళల గుండె ఆరోగ్యానికి గణనీయంగా తోడ్పడతాయని కొత్త అధ్యయనం వెల్లడించింది. ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా, డేనిష్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ పరిశోధన స్పినిచ్, కాలే, బ్రోకలీ వంటి కూరగాయల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. మహిళల్లో గుండెపోటుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, పోషకాహార లోపం ఒక ముఖ్యమైన అంశం. ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్కువగా ఉండటం, అలాగే చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో మంట, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరుగుతాయి. ఇవి గుండె జబ్బులకు దారితీసే కారకాలు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత మహిళల్లో హార్మోన్ల మార్పుల వల్ల గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది, కాబట్టి ఈ దశలో సరైన పోషకాహారం మరింత అవసరం. సమతుల్య, పోషకాలు నిండిన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు వృద్ధ మహిళల గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. విటమిన్ ఖ1 గుండె జబ్బులు నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చడం మేలు. ఈ కూరగాయల్లో విటమిన్ ఖ1 పుష్కలంగా ఉంటుంది. ఇది అథెరోస్క్లెరోటిక్ వాస్కులర్ డిసీజ్‌ల నివారణకు సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. గుండెపోటు, స్ట్రోక్‌ల వల్ల ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ఘాూఎణం ప్రధాన కారణాలు. ఈ అధ్యయనంలో 1,436 మంది వృద్ధ మహిళలు పాల్గొన్నారు. విటమిన్ ఖ1 అధికంగా తీసుకోవడం ఘాూఎణం ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఫలితాలు సూచించాయి. మెడలోని రక్త నాళాల మందాన్ని కూడా తగ్గించవచ్చని, ఇది అథెరోస్క్లెరోసిస్ సూచన అని తెలిపారు. ప్రతి రోజు సుమారు ఒకటిన్నర కప్పుల ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు తీసుకోవడం ద్వారా విటమిన్ ఖ1 మోతాదు పెంచుకోవచ్చు. దీని ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. విటమిన్ ఖ1 30% అధికంగా తీసుకున్న మహిళలు ఘాూఎణం ప్రమాదాన్ని దీర్ఘకాలికంగా తక్కువగా కలిగి ఉన్నారని అధ్యయనం కనుగొంది. ప్రత్యేక పోషకాహార అవసరాలు ఉన్న కమ్యూనిటీల కోసం, ఉదాహరణకు వృద్ధుల సంరక్షణ కేంద్రాల్లో నివసించే వారికి, విటమిన్ ఖ1 అధికంగా ఉన్న కొత్త ఆహారాలను సృష్టించే పనిలో పరిశోధన బృందం నిమగ్నమై ఉంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూరగాయలు ఎంత ముఖ్యమో ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవాలి.

# చిక్కుల్లో మహిళల ఊపిరి..
## పురుషుల కంటే ఎక్కువ మరణాలు!



దేశంలో పురుషులకు మాత్రమే తక్షణ వైద్య సహాయం అందుతోంది. మహిళలకు వస్తున్న ఊపిరితిత్తుల వ్యాధులను పట్టించుకోవట్లేదు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) విషయంలో ఈ నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. 40 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ వ్యాధి విస్తృతి గణనీయంగా పెరిగినట్లు తాజాగా ఓ సమీక్షా పరిశోధన వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు ఈ ముప్పు మరింత అధికంగా ఉంది. సకాలంలో గుర్తించకపోవడం, సరైన చికిత్స అందకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) తరచుగా పట్టించుకోని సమస్యగా మిగిలింది. పురుషులకు మాత్రమే తక్షణ వైద్య సహాయం అందుతోందని నిపుణులు చెబుతారు. పల్మనరీ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలు నిర్వహించిన సమీక్షా పరిశోధన ఈ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. 40 ఏళ్లు దాటిన మహిళల్లో సీఓపీడీ విస్తృతిలో గణనీయ తేడాలు కనపడ్డాయి. ఈ అధ్యయనం మైసూర్ జిల్లాలో 2006-2010 మధ్య జరిగిన పరిశోధనలు, ఒడిశాలో 2013-14లో, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడులో 2007లో జరిగిన సంబంధిత అధ్యయనాలను పరిశీలించింది. సుమారు 16.3 శాతం మహిళల్లో సీఓపీడీ ఉన్నట్లు తేలింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి మరింత ప్రబలంగా ఉంది. అనేక పరిశోధనలను విశ్లేషించగా, ప్రపంచవ్యాప్తంగా సీఓపీడీ విస్తృతిలో అసమానతలు స్పష్టంగా కనపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులకు ఈ వ్యాధి తీవ్రంగా సోకుతుంది. బయోమాస్ ఇంధనాలతో వంట చేసే మహిళలు, పొగతాగని వారు కూడా దీర్ఘకాలిక బ్రోన్కైటిస్, వాయుప్రసరణ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువ. సెకండరీ పొగ, పొగాకు వాడకం, తక్కువ బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), విద్య, అవగాహన లేకపోవడం సీఓపీడీకి ఇతర ప్రమాద కారకాలు. సీఓపీడీని మహిళల్లో సాధారణ దగ్గుగా తేలికగా తీసుకుంటారు. శ్వాసకోశ వైఫల్యం వచ్చాక లేదా పరిస్థితి తీవ్రంగా మారిన తర్వాతే మహిళలు డాక్టర్ దగ్గరకు వెళ్తారు. దక్షిణ కన్నడలోని కటీల్ ప్రాంతంలో మహిళల్లో సీఓపీడీకి కారణాలపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. భారతదేశంలో సీఓపీడీకి ముందస్తు చర్యలు లేకపోవడం వ్యాధి నిర్ధారణలో ఆలస్యం కలిగిస్తుంది. పరిశోధనలో తేలిన అంశం ఏమిటంటే, పొగ తక్కువ తాగినా, పురుషుల కంటే మహిళల్లో మరణాల రేటు ఎక్కువ. వారికి లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. మహిళల్లో వాయుమార్గ వ్యాధి తక్కువ, హార్మోన్ల ప్రభావం తక్కువగా ఉంటుంది. సీఓపీడీ వ్యక్తమయ్యే తీరులో లింగ భేదాలను ఇది సూచిస్తుంది.

## మంగళవారం హనుమంతుడికి
# పూజ చేస్తున్నారా.?



మంగళవారం హనుమంతుడికి చేసే పూజను మెరుగుపరచడానికి, స్వచ్ఛతపై దృష్టి పెట్టండి. నిర్దిష్ట వస్తువులను సమర్పించండి. హనుమాన్ చాలీసా వంటి ప్రార్థనలను పఠించండి. ఉపవాసం ఉండటం, ఎరుపు లేదా కుంకుమ రంగు ధరించడం. కొన్ని ఆహార పదార్థాలను నివారించడం కూడా శుభప్రదం. మరి మంగళవారం హనుమంతుడి పూజ విషయంలో తీసుకోవలసిన నియమాలు ఏంటి.? పరిశుభ్రత, స్వచ్ఛత, దుస్తుల నియమావళి: మీ పూజ కోసం పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించండి. ప్రారంభించే ముందు స్నానం చేయండి. మీ మనస్సు ఏకాగ్రతతో పరధ్యానం లేకుండా చూసుకోండి.


పూజ సమయంలో ఎరుపు లేదా కుంకుమ రంగు దుస్తులు ధరించండి. ఎందుకంటే ఇవి మంగళవారం పూజకు శుభప్రదంగా భావిస్తారు. నైవేద్యాలు, పారాయణం: హనుమంతుడికి సింధూరం, మల్లె నూనె, ఎర్రటి పువ్వులు, లడ్డూలు, బెల్లం సమర్పించండి. హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్తితో “రామ్ నామం” జపించండి. మంగళ్వార్ వ్రత కథ చదవడం లేదా వినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపవాసం, మంత్రం: మంగళవారం నాడు ఉప్పు, ధాన్యాలు తినకుండా ఉపవాసం ఉండటం ఒక సాధారణ ఆచారం. సాయంత్రం వేళ పండ్లు, పాలు, సాబుదాన వంటి వ్రత-స్నేహపూర్వక ఆహారంతో మీరు ఉపవాసాన్ని విరమించవచ్చు. “ఓం హనుమతే నమః” లేదా “ఓం క్రం క్రీం క్రౌం సః భౌమే నమః” అనే మంత్రాన్ని జపించడం మంగళవారం పూజకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. వీటిని నివారించండి: సాధారణంగా మంగళవారం నాడు మాంసం, మద్యం తినకుండా ఉండటం మంచిది. అదనంగా, ఈ రోజున జుట్టు లేదా గోళ్లను కత్తిరించడం మానుకోండి. ఇలా చేయడం అశుభంగా పరిగణిస్తారు. మహిళలకు ప్రత్యేక పరిగణనలు: మహిళలు హనుమంతుడికి చోళ (పవిత్ర నూనె ఆధారిత నైవేద్యం) సమర్పించకూడదు. వారు విగ్రహాన్ని చరణామృతం (విగ్రహాలను స్నానం చేయడానికి ఉపయోగించే పవిత్ర జలం)తో స్నానం చేయకూడదు. కోతులకు ఆహారం పెట్టడం: ముఖ్యంగా మంగళవారం నాడు కోతులకు ఆహారం పెట్టడం వల్ల హనుమంతుడి ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. అరటిపండ్లు, బెల్లం వంటి పండ్లు సాధారణంగా నైవేద్యం పెడతారు.

# ఉదయం నిద్ర లేవగానే ఈ పనులు చేయకండి..!



ఉదయం లేవగానే అద్దంలో చూసుకోవడం, ఆగిపోయిన గడియారం చూడటం, క్రూరమైన జంతువుల చిత్రాలు చూడటం, శుభ్రం చేయని పాత్రలు చూడటం, నీడ చూడటం వంటివి అశుభకరమని నమ్ముతారు. ఇవి రోజంతా మనసులో ఆందోళన, భయం, ప్రతికూలతలను పెంచుతాయని పలు నమ్మకాలు చెబుతున్నాయి. అద్దంలో చూసుకోవడం: మనలో చాలా మందికి ఉదయం మంచం దిగిన వెంటనే అద్దంలో చూసుకోవడం అలవాటు. కానీ శాస్త్రాల ప్రకారం.. మనం లేచిన వెంటనే అద్దంలో మన ముఖం చూసుకోవకూడదు. ఈ అలవాటు మన జీవితంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అంటారు. ఆగిపోయిన గడియారం: ఉదయం నిద్రలేవగానే ఆగిపోయిన గడియారాన్ని చూడటం అశుభమని భావిస్తారు. ఆగిపోయిన గడియారాన్ని చూడటం వల్ల చేయవలసిన పనిలో అడ్డంకులు ఏర్పడటమే కాకుండా, జీవితంలో కొన్ని సమస్యలను కూడా కలిగిస్తాయి. క్రూర జంతువుల చిత్రాలు: ఉదయం నిద్రలేచిన వెంటనే పులులు, సింహాలు మొదలైన క్రూర జంతువుల చిత్రాలను చూడకూడదు. ఎందుకంటే ఇది రోజంతా మనస్సులో ఏదో ఒక విషయం గురించి ఆందోళనను, గందరగోళాన్ని సృష్టిస్తుంది. అలాంటి చిత్రాలు సంఘర్షణ, పోరాటాలను సూచిస్తాయని చెబుతారు. కాబట్టి మీ గదిలో జంతువుల చిత్రాలను ఉంచడం అశుభకరం. ఎంగిలి పాత్రలు: ఉదయం నిద్ర లేవగానే వంటగదిలో శుభ్రం చేయని ఎంగిలి పాత్రలు చూడటం కూడా అశుభమని భావిస్తారు. ఇది ఇంట్లోకి ప్రతికూల శక్తిని, పేదరికాన్ని తీసుకువస్తుందని కూడా నమ్ముతారు. అందుకే రాత్రిపూట పాత్రలను శుభ్రం చేయాలని అంటారు. నీడ: ఉదయం నిద్ర లేవగానే మీ స్వంత నీడను లేదా ఇతరుల నీడను చూడటం మానుకోవాలి, ఎందుకంటే నీడను చూడటం వల్ల దురదృష్టం వస్తుంది. నీడను చూడటం వల్ల ఆ వ్యక్తిలో భయం, ఒత్తిడి, గందరగోళం పెరుగుతాయని అంటారు. అందుకే మీరు సూర్యోదయానికి ముందే మేల్కొనాలి.

## ప్రజా శాంతి,భద్రతలకై యూ/ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీ ఎన్నికలు -2025 ఫేజ్-3 ఆర్మూర్ రెవెన్యూ డివిజన్‌కు డిసెంబర్ 17 నాడు ఎన్నికల సమయంలో ప్రజా శాంతి భద్రతల నిర్వహణ కోసంయూ/ఎస్ 163బిఎన్ ఎస్ఎస్ పోలీస్ కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు.ప్రజా శాంతిని కాపాడటానికి మరియు ఆర్మూర్ రెవెన్యూ మండలాల్లో ( ఆర్మూర్ , ఆలూర్ , బాల్కొండ , భీంగల్ , డొంకేశ్వర్ , కమర్పల్లి , మెండోరా , మోర్తాడ్ , ముప్కాల్ , నందిపేట్ , వేల్పూర్ , ఏర్గట్ల ) లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో యూ/ఎస్ 163బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది.నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నాను. సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి.ఇట్టి ఉత్తర్వులు 15-12-2025 ఉదయం 05:00 గంటల నుండి 18-12-2025 సాయంత్రం 05:00 గంటల వరకు అమలులో ఉంటుంది.ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, తెలియజేశారు.

## బోయినిపల్లి మండలంలో నూతన సర్పంచులు వీరే

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల్లో ఆయా గ్రామ ప్రజలు ఎన్నుకున్న నూతన సర్పంచుల వివరాలు ఇవీ:అనంతపల్లి: గంగాధర కావ్య - లక్ష్మణ్,బూరుగుపల్లి: పెంచాల సౌమ్య - మహేష్ (బీఆర్ఎస్), బోయినిపల్లి: నల్ల మోహన్ (కాంగ్రెస్),దుంద్రపల్లి: జంగం అంజయ్య (కాంగ్రెస్), కోరెం: జంపుక మాధవి - ఆనంద్ (బీఆర్ఎస్), జగ్గారాపల్లి: సుద్దాల మధు, కొదురుపాక: కత్తెరపాక మంజుల -సుధాకర్(బీఆర్ఎస్), కొత్తపేట: ఇల్లందుల రాజేశం, మల్లాపూర్: ఆకుల వనిత - నాగయ్య (కాంగ్రెస్), దేశాయిపల్లి: నిమ్మ భాగ్య - శ్రీనివాస్ (బీఆర్ఎస్), మాన్వాడ: కట్ట గోవర్ధన్ (బీఆర్ఎస్), రామన్నపేట: చింతపల్లి కవిత - వెంకట్ రెడ్డి,రత్నంపేట: డాక్టర్ కౌడగాని



వెంకటేష్ (కాంగ్రెస్),స్తంభంపల్లి: బొంగాని అశోక్ గౌడ్ (బీజేపీ),వరదవెల్లి: చల్లా శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), తడగొండ: ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్),గుండన్నపల్లి: కొప్పుల లావణ్య



- నగేష్(కాంగ్రెస్),నర్సింగాపూర్: మాడిశెట్టి సరిత (కాంగ్రెస్), విలాసాగర్: ఏనుగుల కనుకయ్య (కాంగ్రెస్),నీలోజిపల్లి: అనుముల భాస్కర్ (బీఆర్ఎస్), మల్కాపూర్ : మద్దపల్లి తులసి-గంగయ్య, మర్లపేట: భీంరెడ్డి



మహేశ్వర్ రెడ్డి(కాంగ్రెస్) లు సర్పంచులుగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు ఆయా గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బూరుగుపల్లి గ్రామ సర్పంచ్- ఉప సర్పంచ్‌గా పెంచాల సౌమ్య- మహేష్, చంద్రయ్య గెలుపు

### -బూరుగుపల్లి గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని వెల్లడి

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్‌గా పెంచాల సౌమ్య%-%మహేష్, ఉప సర్పంచ్‌గా కల్లెపల్లి చంద్రయ్య విజయం సాధించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రతి సమస్యను ప్రజలతో కలిసి పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ పెంచాల సౌమ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయబోమని తెలిపారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా అందరిని కలుపుకొని పనిచేస్తామని, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ కల్లెపల్లి



చంద్రయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రయాణంలో సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతి వార్డు



సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు కాబట్టి గెలిపించండి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలంలోని కంఠం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి (ఉంగరం గుర్తు) అజిగిరి సాయినాథ్ కి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గ్రామంలో ఘనంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తన సమస్యలుగా తీసుకుని పనిచేసే సజ్జన నాయకుడు అజిగిరి సాయినాథ్ ని ప్రశంసించారు. కంఠం గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్పష్టమైన దృష్టి, నిబద్ధత, కార్యాచరణతో ముందుకు సాగుతున్న నాయకుడు ఆయనేనని పేర్కొన్నారు.గ్రామంలో తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ, మహిళల సంక్షేమం వంటి ప్రతి అంశంపై సాయినాథ్ స్పష్టమైన అభివృద్ధి ప్రణాళికను రూపొందించారని తెలిపారు. సర్పంచ్‌గా ఎన్నికైన వెంటనే అభివృద్ధి పరుగులు పెట్టేలా కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.అందుకే కంఠం గ్రామ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అజిగిరి సాయినాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ భవిష్యత్తును సురక్షిత చేతుల్లో పెట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మినారాయణ ,ఏబీవీపీ నాయకులు నరేష్ ,బీజేపీ నాయకులు ప్రభాకర్ , మఠం.పవన్, ఆనంద్ , మారెవర్ కృష్ణ, సుగంధం. హరీష్, ఏబీవీపీ రాకేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కంఠం గ్రామం మొత్తం ఉత్సాహం, విశ్వాసంతో నిండిన వాతావరణంలో ఈ ప్రచారం విజయవంతంగా కొనసాగింది.

## తెలంగాణలో ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారు : వద్దిరాజు రవిచంద్ర

టేకులపల్లి, డిసెంబర్ 14: తెలంగాణలో ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. భవిష్యత్ బీఆర్ఎస్‌దే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీల ద్రోహి కాంగ్రెస్ అని, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఖమ్మం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్ చేరికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిషత్తులో మంచి స్థానం ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్‌లో హామీ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ జరిగే అక్రమాలను, దౌర్జన్యాలను తట్టుకోలేక కాంగ్రెస్ ఉండలేక ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ, బేతంపూడి పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నేత భూక్య దల్ సింగ్ నాయక్ బీఆర్ఎస్ లో కేసీఆర్ నాయకత్వంలోని వచ్చారని తెలిపారు. టేకులపల్లి మండలంలో బీసీలకు ఒక్క వార్డు మెంబర్ కూడా కాంగ్రెస్ ఇవ్వలేదని, మళ్లీ పార్టీ తరఫున బీసీలకు ఇస్తామంటారు.. బీసీపై ప్రేమ ఉందని చెబుతుంటారని అన్నారు. పోలీసులు ఖాకీ డ్రెస్ వేసుకున్నట్లు లేరని, కాంగ్రెస్ డ్రెస్‌లో ఉన్నారని ధ్వజమెత్తారు. ఇల్లెందు ఎమ్మెల్యే తమ్ముడు నామినేషన్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అయ్యప్పమాలలో ఉన్నప్పటికీ కొడుతున్నప్పుడు అధికారులు ఏం చేస్తున్నారని వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అంతంత మాత్రమేనని, కాంగ్రెస్ సర్కార్ బీసీలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. బీసీలందరూ టేకులపల్లి, ఇల్లెందులో జరిగే మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా బీఆర్ఎస్



సర్పంచ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డికి పుట్ బాల్ ఆటగాడు మెస్సీపై ఉన్న ప్రేమ బీసీలపై లేదన్నారు. ఒక బీసీ బిడ్డగా నేను పార్లమెంట్‌లో ప్రైవేటు బీసీ బిల్లు ప్రవేశపెడతానని.. అన్ని పార్టీల మద్దతు నిలవాలన్నారు. టేకులపల్లి మండలంలోని దాసుతండా మూడు ఏకగ్రీవ వార్డు సభ్యులు, చుక్కలబోడు 8మంది వార్డు సభ్యులు, పలు పంచాయతీల నుంచి పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఒక బీసీ బిడ్డగా నేను పార్లమెంట్లో ప్రైవేటు బీసీ బిల్లు ప్రవేశపెడతా అని.. అన్ని పార్టీల మద్దతు నిలవాలని కోరారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ.. టేకులపల్లి మండలంలోని దాసుతండా మూడు ఏకగ్రీవ వార్డు సభ్యులు, చుక్కలబోడు 8 మంది వార్డు సభ్యులు, పలు పంచాయతీల నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ, బేతంపూడి పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఇల్లెందు కాంగ్రెస్ నేత భూక్యా దళ్ సింగ్ నాయక్, మాజీ దళాకమాండ్ పూనెం నర్సయ్య పలు పంచాయతీలోని కాంగ్రెస్ నేతలు చేరారు.

## జిల్లాలో రెండో ఫేజ్ పోలింగ్ 84.41శాతం

### మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.

## నారాయణపేట జిల్లాలో 84.33 పోలింగ్ శాతం నమోదు



నారాయణ పేట : జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ 84.33 శాతం నమోదు అయింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. రెండో విడత లో దామరగిద్ద, నారాయణ పేట , ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,50,318 ఓట్లు ఉండగా మొత్తం 1,26,769ఓట్లు పోల్ అయ్యాయి. పూర్తిగా పోలింగ్ ముగిసిన తర్వాత 84.33 శాతంగా నమోదు అయింది.రెండో విడత పోలింగ్‌లో నాలుగు మండలాల్లో మొత్తం 76,642 మంది మహిళా ఓటర్లకు గాను 64,065మంది , 73 ,674మంది పురుష ఓటర్లకు గాను 62,703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగు మండలాలలో అత్యధికంగా దామరగిద్ద మండలంలో 85.21 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ధన్వాడ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది.

### మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం

దామరగిద్ద మండలంలో మొత్తం ఓటర్లు 39,812 మంది ఓటర్లు ఉండగా, 33,925 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 85.12 శాతం పోలింగ్ నమోదు అయింది.ధన్వాడ మండలంలో మొత్తం ఓటర్లు 30,019 మంది ఉండగా, 24,659 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది. మరికల్ మండలంలో మొత్తం 33, 444 మంది ఓటర్లు ఉండగా, 28,381మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 84. 86శాతం పోలింగ్ నమోదు అయింది. నారాయణ పేట మండలంలో మొత్తం ఓటర్లు 47043 మంది ఉండగా వారిలో 39,804మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్ శివాజీ



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్ డిపో యొక్క బస్ లో ఇరవై వేలు రూపాయలుమొబైల్ ఫోన్, బ్యాగు మర్చిపోయి దిగిపోయినా ప్రయాణికుడికి తిరిగి అప్పజెప్పిన ఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే ఆదివారం ఇబ్రహీంపట్నం నుండి జెబిఎస్‌కు బయలు దేరిన బస్ యంజాల్ వద్ద 203/2 సర్వీస్ ఎక్కిన ఒక మహిళా ప్రయాణికుడు బస్సులో పొరపాటున 20,000 విలువైన తన వ్యక్తిగత బ్యాగును (20,000 విలువైన మొబైల్ ఫోన్) మర్చిపోయి ఉప్పల్ ఎక్స్ రోడ్‌లో దిగాడు.ఇది గమనించిన కండక్టర్ శివాజీ, డ్రైవర్ శివ వెంటనే అప్రమత్తమై బ్యాగును భద్రపరిచారు. వారు ప్రయాణికురాలి వివరాలను సేకరించి ఎటువంటి ఆలస్యం లేకుండా సురక్షితంగా ఆమెకు తిరిగి ఇచ్చారు.ఈ సేవకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రయాణికుడు తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఇబ్రహీంపట్నం డిపోకు, అలాగే డ్రైవర్లు, కండక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న డిపో మేనేజర్ వెంకట నర్సప్ప వారి నిజాయితీ మరియు బాధ్యతాయుతమైన సేవలను ప్రశంసించి అభినందనలు తెలిపారు.

## నేను బీఆర్ఎస్ వీడటానికి హరీశ్‌రావు కారణం కాదు: జగ్గారెడ్డి




తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మండిపడ్డారు. జగ్గారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో నుంచి బయటకు రావడానికి హరీశ్‌రావు కారణమని చేసిన ఆరోపణలను ఖండించారు. కవిత చేసిన ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. తాను హరీశ్‌రావుపై కోపంతో కాంగ్రెస్‌లోకి రాలేదని తెలిపారు. తాను బీఆర్ఎస్ వీడటానికి హరీశ్‌రావు కారణం కాదని పేర్కొన్నారు. కేసీఆర్ కుమార్తె స్టేట్‌మెంట్ రాంగ్ అని అన్నారు. కేసీఆర్ కూతురు కాబట్టే కవిత లీడర్ అయ్యారు.. అందుకే ఆమెను కేసీఆర్ కుమార్తె అంటున్నా అని వివరించారు. తాను కాంగ్రెస్‌లోకి రావడానికి వైఎస్ఆర్ కారణమని జగ్గారెడ్డి తెలిపారు. తన పనితీరు నచ్చి కాంగ్రెస్‌లోకి రావాలని వైఎస్ఆర్ పిలిచారని చెప్పారు. తన మీద సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కవిత తనపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నేను కొంత డిస్ట్రబ్ అయ్యానని జగ్గారెడ్డి తెలిపారు. అందుకే ఎవరి ఫొటోలు వద్దు.. రాహుల్ గాంధీ ఫొటో ఒక్కటే పెట్టాలని చెప్పానని పేర్కొన్నారు. అన్నీ ఇప్పుడే చెప్పను.. సమయం వచ్చినప్పుడు చెప్తానని అన్నారు. ఎవరి వల్ల డిస్ట్రబ్ అయ్యాననేది మే నెలలో చెబుతానని ప్రకటించారు. నేను డిసైడ్ అయ్యాక వెనక్కి రాను, ముందుకెళ్తా అని స్పష్టం చేశారు. ప్రచార కమిటీ చైర్మన్ పదవిపై కూడా ఆసక్తి లేదని స్పష్టం చేశారు.



# ఇంద్రజ షాకింగ్ కామెంట్స్

టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఇంద్రజ ఒకరు. జబర్దస్త్ షోలో జడ్జ్‌గా వ్యవహరిస్తున్న ఇంద్రజ ఇండస్ట్రీలో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. మళ్లీ సినిమాల్లో నటించే ప్రయత్నాలు చేస్తోంది. 'శ్రీదేవి డ్రామా కంపెనీ' వంటి షోల్లోనూ జడ్జిగా కొనసాగుతూ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటిస్తోంది. తాజాగా, వర్ష హోస్ట్ చేస్తున్న కిసిక్ టాక్ షోలో పాల్గొన్న ఇంద్రజ షాకింగ్ కామెంట్స్ చేసింది. సోషల్ మీడియాలో పబ్లిక్ ఫ్లాట్‌ఫామ్‌లలో కనిపించే కొన్ని ట్రెండ్స్, అవుట్‌ఫిట్స్‌పై అసహనం వ్యక్తం చేసింది. అలాగే వాటిని ధరించిన అమ్మాయిలు.. నా డ్రెస్ నా ఇష్టం నాకు నచ్చినట్లే ఉంటా నువ్వెవరు అడగడానికి అని అంటే కుదరని ఫైర్ అయింది. పబ్లిక్‌గా తిరుగుతూ అసభ్యకరంగా కాస్ట్యూమ్ ఉంటే.. ఎదుటివారికి కూడా కామెంట్ చేసే హక్కు ఉంటుదని చెప్పింది. అంతేకాకుండా ఇంట్లో ఎలా ఉన్నా కానీ ఫ్రెండ్స్, ప్రైవేట్ స్పేస్‌లో పద్ధతిగా, మర్యాద, డ్రెస్సింగ్ సెన్స్‌తో ఉండాలని వ్యాఖ్యానించింది. ఇంట్లో నచ్చినట్లు మాట్లాడినట్లుగా.. బయట స్టైల్‌గా ఉండి మాట్లాడతానంటే అది పనిచేయదు అని అన్నారు. నా డ్రెస్ నా ఇష్టం అంటే ఒకేకానీ ఎవరైనా కామెంట్ చేస్తే ఎందుకు అలా అంటున్నారనే రైట్ లేదని పేర్కొంది. అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఒకరి అభిప్రాయం నచ్చకపోయినా .. ఎదుటివారి నోరు మూయించలేం అని వివరించింది. మీ దుస్తులపై నెగిటీవ్ కామెంట్స్ చేసినా తట్టుకునే ధైర్యం ఉంటేనే అలాంటి అవుట్‌ఫిట్స్ ధరించాలని కోరింది. పబ్లిక్‌లోకిరాగానే, అసభ్యకరంగా కనిపించే విధంగా కాకుండా పద్ధతిగా ఉండాలి. ట్రోల్స్ వచ్చినా సరే అనుకుంటే బోల్డ్ డ్రెస్సింగ్ ప్రయత్నించండి అని సూచించింది.

## క్యాన్సర్‌తో పోరాడుతున్న నటి..
# సాయం చేయండి



టాలీవుడ్‌లో సహాయ నటిగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాహిని అలియాస్ పద్మక్క ప్రస్తుతం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఐసీయూలో చికిత్స పొందుతున్న వార్త పరిశ్రమలో కలకలం రేపుతోంది. 1978లో జన్మించిన వాహిని, టెలివిజన్ ప్రేక్షకులకు 'జయ వాహిని' పేరుతో బాగా దగ్గరైంది. చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాల కంటే టీవీ సీరియల్స్‌లో ఆమె ప్రయాణం మరింత బలంగా కొనసాగింది. జెమిని, ఈటీవీ వంటి ప్రముఖ చానెల్స్‌లో ప్రసారమైన అనేక సీరియల్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు సంపాదించారు. ఇటీవల ఆమె 'బహిర్భూమి' అనే సినిమాలో కూడా కనిపించారు. అయితే, ఈ టాలెంటెడ్ నటి ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి క్షీణించడంతో అవయవాల పనితీరులో లోపాలు కనిపించి ప్రస్తుతం ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యుల ప్రకారం, వాహినికి జరుగుతున్న నిరంతర చికిత్స, కీమోథెరపీ, శస్త్రచికిత్సలు, ఐసీయూ కేర్ కోసం ?25 లక్షల నుంచి ?35 లక్షల మధ్య ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సినీనటి కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో భావోద్వేగంతో చేసిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. వాహిని తమ చిన్ననాటి స్నేహితురాలని, విజయనగరం లో మా ఇళ్లు పక్కపక్కనే ఉండేవని గుర్తుచేసుకున్న కల్యాణి, ఇప్పుడు జీవన్మరణ పోరులో ఉన్న వాహినికి పరిశ్రమ, అభిమానులు తప్పకుండా చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## వైల్డ్ బ్లాక్‌బస్టర్ 'మోగ్లీ'..
# తొలి రోజే కోటి వసూళ్లు!




యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటించిన తాజా చిత్రం 'మోగ్లీ' బాక్సాఫీస్ వద్ద బోణీ అదిరింది. యువ దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 13, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమాకు పాజిటివ్ టాక్ లభిస్తోంది. 'మోగ్లీ' తొలి రోజే కలెక్షన్ల పరంగా అదరగొట్టింది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజే ఈ చిత్రం రూ. 1.22 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా వెల్లడించింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం కలెక్షన్స్ నమోదు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, "వైల్డ్ బ్లాక్‌బస్టర్" అంటూ చిత్ర యూనిట్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో రోషన్, సాక్షిలతో పాటు బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## పెళ్లి తర్వాత భర్తతో తొలిసారి దర్శనం ఇచ్చిన సమంత..
# ముంబైలో ఏం చేస్తున్నారు

నటి సమంత,దర్శకుడు రాజ్ నిడిమోరు డిసెంబర్ 1న కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల సమక్షంలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ శుభవార్తను సమంత సోషల్ మీడియాలో ఒక స్వీట్ నోట్‌తో స్వయంగా ధృవీకరించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా జరిగిన ఈ పెళ్లి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కోయంబత్తూర్‌లోని ఇషా ఫౌండేషన్‌లో లింగ భైరవ సంప్రదాయంలో ఈ వివాహం జరగడం విశేషంగా నిలిచింది.పెళ్లి తర్వాత సమంత%-%రాజ్ జంట తొలిసారిగా కలిసి బహిరంగంగా కనిపించారు.శనివారం మధ్యాహ్నం ముంబై విమానాశ్రయం నుంచి బయలుదేరుతున్న సమయంలో ఈ నూతన వధూవరులు కెమెరాలకు చిక్కారు. ఇద్దరూ సాధారణ దుస్తుల్లో సింపుల్‌గా కనిపించగా, ఫోటోగ్రాఫర్లు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేయగా వారు చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపారు.

సమంత అక్కినేని గతంలో నాగ చైతన్యను వివాహం చేసుకుని విడిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నాగ చైతన్య నటి శోభిత ధూళిపాలను పెళ్లాడారు. మరోవైపు రాజ్ నిడిమోరు 2015లో శ్యామలి దేతో వివాహం చేసుకోగా, 2022లో వీరు విడిపోయినట్లు ప్రచారం జరిగింది. సమంత%-%రాజ్ మధ్య సంబంధం గురించి గత ఏడాది ప్రారంభం నుంచే పుకార్లు వినిపించాయి. అప్పటి నుంచి ఈ జంట బహిరంగ కార్యక్రమాల్లో కలిసి కనిపించడం, కలిసి నివసిస్తున్నారన్న వార్తలు రావడం చర్చకు దారితీశాయి. అయినప్పటికీ ఇద్దరూ తమ బంధంపై ఎప్పుడూ అధికారిక ప్రకటన చేయలేదు.సమంత తన సోషల్ మీడియా పోస్టుల్లో అప్పుడప్పుడు రాజ్ పేరును



ప్రస్తావిస్తూ అభిమానులను టీజ్ చేసినా, వారి సంబంధాన్ని స్పష్టంగా ధృవీకరించలేదు. ఇక వీరి పరిచయం 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2' సెట్స్‌లో మొదలైందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ సిరీస్ పూర్తైన తర్వాత కూడా కలిసి పలు ప్రాజెక్ట్‌లలో పని చేయడం వల్ల స్నేహం కాస్తా ప్రేమగా మారిందని సమాచారం. 'సిటాడెల్: హనీ బన్నీ' కోసం దాదాపు ఏడాది పాటు కలిసి పనిచేయగా, ప్రస్తుతం రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న 'రక్త్ బ్రహ్మాండ్' వెబ్ సిరీస్‌లో కూడా సమంత నటిస్తోంది. ఈ సిరీస్‌లో ఆదిత్య రాయ్ కపూర్, అలీ ఫజల్, వామికా గబ్బి, జైదీప్ అహ్లావత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2026లో విడుదలయ్యే అవకాశమున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొత్తంగా, చాలా కాలంగా కొనసాగిన పుకార్లకు సమంత%-%రాజ్ పెళ్లి ముగింపునిచ్చింది.

## ఆదిసాయికుమార్ నా పేరు శంబాల
# సాంగ్ చూశారా..?




టాలీవుడ్ యంగ్ యాక్టర్ ఆదిసాయికుమార్ నటిస్తోన్న తాజా చిత్రం శంబాల . డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తోన్న శంబాల చిత్రానికి ఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నాడు. శంబాల మిస్టికల్ వరల్డ్ ఎలా ఉండబోతుందో హింట్ ఇస్తూ కట్ చేసిన మేకింగ్ విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఈ సారి హిట్ కొట్టడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.ఈ మూవీ నుంచి నా పేరు శంబాల సాంగ్ విడుదల చేశారు మేకర్స్. సినిమా థీమ్ ఎలా ఉండబోతుందో హింట్ ఇస్తూ.. శంబాల ప్రపంచాన్ని చూపిస్తున్న ఇంట్రో సాంగ్ సినిమాకు హైలెట్‌గా నిలిచిపోనుందని విజువల్స్ చెబుతున్నాయి. కిట్టు విస్సా ప్రగడ రాసిన ఈ పాటను శ్రీచరణ్ పాకాలకంపోజిషన్‌లో గీతా మాధురి పాడింది.మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో ఆది సాయికుమార్ మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తూ సినిమా కథపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. మరోవైపు పొలంలో వింత ఆకారంలో ఉన్న దిష్టిబొమ్మ.. మరోవైపు ఆకాశం నుంచి భూమివైపు వస్తున్న నిప్పు కణం చూడొచ్చు. అనుమానాస్పద ప్రపంచం.. అంటూ శంబాల మూవీపై హైప్ పెంచేస్తున్నారు మేకర్స్.

## లేడీ ఓరియెంటెడ్ కథకు
# గ్రీన్‌సిగ్నల్?

కథాంశాల ఎంపికలో కొత్తదనం, పాత్రలపరంగా వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ దక్షిణాదిలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది సాయిపల్లవి. ఈ ఏడాది 'తండేల్'తో ప్రేక్షకుల్ని అలరించిందీ భామ. ప్రస్తుతం హిందీలో భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ'లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ అమ్మడు ఓ మహిళా ప్రధాన చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని సమాచారం. బలమైన భావోద్వేగాలతో వెండితెరపై కథల్ని ఆవిష్కరిస్తుంటారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. సాయిపల్లవిని దృష్టిలో పెట్టుకొని ఆయన ఓ అద్భుతమైన లేడీ ఓరియెంటెడ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇటీవలే సాయిపల్లవికి కథ వినిపించారని, ఆమె ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించనుందని సమాచారం. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారి క ప్రకటన రావాల్సిందే.



## రాంచందర్ రావు ను కలిసిన బిజెపి ఉపసర్పంచ్ వట్టే స్వరూప



మేడిపల్లి(ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా మామిడాల గ్రామం ఉప సర్పంచ్ గా బిజెపి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన వట్టి స్వరూప నాగరాజు లు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఆర్థిక అభివృద్ధిలో గణనీయమైన వృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోడీ అఖండ భారత దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బిజెపి ని మరింత పటిష్టం చేయాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు బిజెపిలో ఉన్నత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు.ఇందులో మేడ్చల్ జిల్లా బిజెపి బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు, సూర్యాపేట జిల్లా బీజేవైఎం జిల్లా నాయకులు సలికంటి నాగరాజు, వట్టే రాజు, పింగిలి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాద స్థలంలో ఇందిరమ్మ ఇల్లు రద్దు చేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి



పోచారం(ప్రశ్న న్యూస్) మేడ్చెల్ జిల్లా,పోచారం మున్సిపాలిటీ పరిధిలో కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని దానిని రద్దు చేయాలని జిహెచ్ఎంసి పరిధిలోని పోచారం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. నారపల్లిగ్రామ నివాసైన కమలమ్మ భర్త యాదయ్య తండ్రి గ్యార చిలకయ్య తన తల్లిదండ్రుల ఆస్తి సర్వే నెంబర్ 1 లో 22%యా% గజాల స్థలంలో తనకు వాటా ఉందని, తన అన్నదమ్ములు గ్యార వెంకటేష్, గ్యార శ్రీరాములు, గ్యార స్వామి, గ్యార ముత్యాలు, స్థలం అక్కుదారైన నా తల్లి గ్యార పోచమ్మ కు ఎలాంటి సమాచారం కానీ, ఆమె అమ్మినట్టు సంతకం చేయలేదని, గ్యార పెంటయ్య, గ్యార యాదయ్య మా అన్నలు గౌలిగూడ కు చెందిన బి.రాము యాదవ్ తండ్రి సత్తయ్య యాదవ్, బి లక్ష్మణ్ యాదవ్ తండ్రి సత్తయ్య యాదవ్ లకు విక్రయించారని 2200 గజాల స్థలంలో తనకు రావలసిన 1/7 వాటా ఇవ్వాలని కోర్టులో సివిల్ పిటిషన్ ఓ ఎస్ నెంబర్: 1930/2022 ( ఓ ఎస్ నెం:548/2021) కోర్టు కేసులో ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, ఇందులో నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు, కోర్టు కేసులో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు రద్దు చేసి, నిర్మాణం పనులు ఆపాలని అక్కుదారులు శుక్రవారం పోచారం డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కోర్టు వివాదం ముగిసే వరకు నారపల్లి సర్వే నెంబర్ 1లో 2200 గజాల స్థలంలో ఎలాంటి నిర్మాణపు అనుమతులు ఇవ్వద్దని మున్సిపల్ అధికారులను సంబంధిత అధికారులను కోరారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు

### విజయోత్సవ ర్యాలీలు నిషేధం: ఎస్పీ మహేష్ బి.గీతే

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని. ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పులు

**- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం, గ్రామీణ ఓటర్లు ప్రభుత్వ పాలనపై వ్యక్తం చేసిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలిచింది.ఈ ఫలితాలపై టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని వ్యాఖ్యానించారు.పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మహేష్ గౌడ్ తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేయడం ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసిందని టీపీసీసీ చీఫ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన, సంక్షేమ%–%అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్న తీరు ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు.ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయపరిచిన పాలన ప్రజలకు నమ్మకాన్ని కలిగించిందని ఆయన అన్నారు.గ్రామస్థాయి సమస్యలను గుర్తించి, వాటి ఎప్పటికపుడు పరిష్కారానికి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందని మహేష్ గౌడ్ విశ్లేషించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని మరింత పెంచాయని చెప్పారు. ప్రజలను నేరుగా కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే పద్ధతి పార్టీ బలాన్ని పటిష్టం చేస్తోందని పేర్కొన్నారు."సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి" అనే నినాదానికి ప్రజలు పట్టం కట్టారని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి స్పష్టమైన ప్రతీక అని మహేష్ గౌడ్ అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించిందని కూడా పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలు అభివృద్ధి%–%సంక్షేమాన్ని కేంద్రంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, తెలంగాణలో నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతోందని టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీఇచ్చారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మహేష్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలి, రెండో విడత ఫలితాలు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ధృవీకరించారు.

## పార్కు ముసుగులో పట్టే దారి భూమిని ఆక్రమించేందుకు కబ్జాదారుల కుట్ర

**భూమిని కబ్జా చేసి పార్క్ ఏర్పాటు చేసిన ప్రగతి అసోసియేషన్ వెంచర్ యజమాన్యం**
**ప్రజావాణిలో ఫిర్యాదుతో సర్వేకు ఆదేశించిన కలెక్టర్**
**సర్వేనెంబర్ 68/1/ఇ/1/2 లోని 20 గుంటల భూమి మాదేనని తెల్చిన సర్వే అధికారులు**
**కలెక్టర్ అనుమతితో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం**
**భూ కబ్జాదారులు మున్సిపల్ అధికారులు కుమ్మక్కై ప్రహరీ గోడ కూల్చివేత**
**భూ కబ్జాదాలకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు**
**పార్కు స్థలం అంటూ హైడ్రాను ప్రక్కదోవ పట్టిస్తున్న కబ్జాదారులు మున్సిపల్ అధికారులు**
**తన 20 గుంటల భూమికి పక్క అధికారిక పత్రాలు ఉన్నాయన్న**
**భూమి యజమాని నందకుమార్ గైక్వాడ్**



ఘట్కేసర్ (ప్రశ్న న్యూస్) మేడ్చెల్ జిల్లా,ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో వెంచర్ నిర్వాహకులు తమ భూమిని ఆక్రమించి అందులో పార్కు ఏర్పాటు చేశారని సికింద్రాబాద్ కు చెందిన నంద కుమార్ గైక్వాడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందకుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఘట్కేసర్ నివాసి డి.శివారెడ్డి తండ్రి.జంగారెడ్డి చెందిన 68/1/ఇ/1/2 లోని 2 ఎకరాల 1 గుంట లో 2010 లో నందకుమార్ గైక్వాడ్ నుండి సర్వేనెంబర్ 68/1/ఇ/1/2 (20 గుంటలు గుంటలు) భూమిని కొనుగోలు చేశామని, 2019 లో శివారెడ్డి ఒక ఎకరం 17 గుంటల భూమిని ప్రగతి అసోసియేషన్ వారు కొనుగోలు చేసి అందులో వెంచర్ వేశారని తెలిపారు. కొంతకాలం గడిచిన తర్వాత తమ భూమిని ప్రగతి అసోసియేషన్ ఎంక్లేవ్ యజమాన్యం ఆక్రమించి అందులో తెలివిగా పార్కును ఏర్పాటు చేశారని, ప్లాటు చేస్తే సమస్య అవుతుందని, పార్కుకు ఇస్తే ఏదైనా సమస్య ఉంటే మున్సిపల్ అధికారులు చూసుకుంటుందని అతి తెలివితేటలు ఉపయోగించి పార్కు ఏర్పాటు చేశారన్నారు. నా భూమి కబ్జాక్ గురైందని ప్రజావాణిలో కలెక్టర్ కు పలు మార్లు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సర్వే చేయించి అట్టి భూమి మాదే అని తేల్చారని తెలిపారు.మా 20 గుంటల భూమికి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించామని తెలిపారు. నిరాధారమైన ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వకుండానే ప్రహరీ గోడను కూల్చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడా పెట్టి కొంత భూమిని కొనుక్కుంటే పలుకుబడి ఉన్న కొంతమంది నాయకుల అండదండలతో నా భూమిని ఆక్రమించుకున్నారని ఆనంద్ కుమార్ గైక్వాడ్ బోరున విలపించాడు. మున్సిపల్ అధికారులు వెంచర్ యజమాన్యంతో కుమ్మక్కై ప్రహరీ గోడను కూల్చారని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాకు భూమి మీ మాకు భూమి మీద యజమాని శివారెడ్డి దీనికి సాక్ష్యం అనే తెలిపారు.మాకు భూమి అమ్మిన యజమాని శివారెడ్డి దీనికి సాక్ష్యం అని తెలిపారు. ఆ భూమిని మాకు అమ్మలంటూ వెంచర్ నిర్వాహకులు మధ్యవర్తితో ఎన్నోసార్లు ప్రలోభాలకి గురి చేశారని, వాళ్లు మాతో మాట్లాడిన వీడియోలు కూడా ఉన్నాయని నందకుమార్ గైక్వాడ్ తెలిపారు.

### కలెక్టర్ ఆదేశాల సైతం బేఖాతర్..

కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వేనెంబర్ 68/1/ఇ/1/2లోని 20గుంటల భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకుంటే పార్కు స్థలం అంటూ తప్పుడు ఫిర్యాదు హైడ్రాను ప్రక్కదోవ పట్టిస్తూ భూ కబ్జాదారులు మున్సిపల్ సిబ్బంది నిర్మించుకున్న గోడని కొలగొట్టారని కలెక్టర్ కు నందకుమార్ గైక్వాడ్ ఫిర్యాదు చేయడంతో. భూమిని మళ్లీ సర్వే చేయించండి అంటూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు.ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు తమ భూమిని చుట్టూ గోడని కూలగొట్టారని నందకుమార్ గైక్వాడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడిలో నందకుమార్ గైక్వాడ్ గుండెపోటు కు గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. మా గోడ ఎవరో గుర్తు తెలియని వాళ్ళు కూలగొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని విలపించారు. ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చి న్యాయంగా మా భూమిని మాకు తిరిగి అప్పగించాలని నందకుమార్ గైక్వాడ్ కోరారు.

## దేశభక్తి, సంస్కృతి సంప్రదాయాలతో కూడిన విలువైన విద్యనందిస్తున్న శ్రీ సరస్వతి విద్యా మంధిరాలు

### మాజీ ఎం.పి.బీబీ పాటిల్





చత్రినాక (పశ్న న్యూస్) దేశ భక్తి, సంస్కృతి సంప్రదాయాల విలువలతో కూడిన విద్యను అందించడంలో శ్రీ సరస్వతి విద్య మంధిరాలు ముందున్నాయని మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. కందికల్ గేట్ సమీపంలోని చిత్రగుప్త దేవాలయం వద్దనున్న శ్రీ సరస్వతి విద్య మందిర్ లో ఆదివారం నాడు పూర్వ విద్యార్థులు,హితైషుల ఆద్వర్యంలో నిర్వహించిన మహా సమ్మెళన కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గొన్న బీబీ పాటిల్ మాట్లాడుతు1952 లో నానాజీ దేశముఖ్ ఆధ్వర్యంలో గోరక్ పూర్ లో శ్రీ సరస్వతి విధ్యామందిర్ తొలి పాఠశాల ప్రారంభమైయిందని తెలుపుచు, గత 73 ఏళ్ళుగా సరస్వతీ విద్యా మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విలువైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం పూర్వ విధ్యార్థులు తమ పాత్రను పోషించటం హర్షణీయమన్నారు. గొప్ప ఆలోచనలతో ముందడుగు వేస్తున్న నిర్వాహకులకు మరింత సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో బాలాక్సీ ఫార్మాసూటికల్ లిమిటెడ్ ఎండి మీనోషి మహేశ్వరి, విద్యాభారతి క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, శ్రీ సరస్వతీ విద్యా పీఠం తెలంగాణ ప్రాంత సంఘటనా కార్యదర్శి వతకమూరి శ్రీనివాస్, తెలంగాణ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రాంత కార్యదర్శి బొడ్డు శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం పూర్వ ఆచార్యులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కొక్కొండ ఆశీష్, కోశాధికారి చేగూరి పరమేష్, పాఠశాల సమితి అధ్యక్షులు కటకం ప్రసన్నకుమార్, ప్రబంధకారిణి అధ్యక్షులు రవి నారాయణ ధరక్, ప్రధానాచార్యులు ఎన్. మల్లేష్, 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మందాడి శివారెడ్డి, తిరుపతి, వినోద్ , శ్రీనివాస్ యాదవ్, రవీందర్, మధు, సంతోష్, సాయినాథ్, రాకేష్, దీపక్ చారి, రాజేశ్, తో పాటు 1985 నుండి 2005 ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## ఇండ్ల స్థలాల పై కొత్త విధానం తేవాలి

**టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభ ఏకగ్రీవ తీర్మానం**



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం మల్కాజిగిరి నేరేడుమెట్ ఎస్ ఎస్ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుమ్మడి హరిప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తేవాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్దితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. సంఘంగా గుర్తింపు పొంది సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను ఖండించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాసిన బాధ్యత ఉందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సలీమ మాట్లాడారు. గత కార్యక్రమాల నివేదికను గుమ్మడి హరిప్రసాద్ ప్రవేశపెట్టారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బానోతు రవి, పి మోహన్ రెడ్డి, కొండ స్వామి , జి రోజా రాణి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

### -టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జి రోజా రాణి, ఎం రామ్ బాబు, నరేంద్ర, కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శులుగా ఐ సత్యనారాయణ, సింగం రాజు, జె సుధాకర్, కోశాధికారిగా మధు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, పాండు, హుస్సేన్, రజనీకాంత్, మహేందర్, పి నరసింహమ్మ, ది అరుణ్ కుమార్, ఏ విష్ణు, సిహెచ్ నరసింహ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, పి కిరణ్, బి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా వినోద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుమ్మడి హరిప్రసాద్, బాలు, ఎస్ రాజేంద్ర ఎన్నికయ్యారు.

# సీజ్ చేసిన భవన నిర్మాణం పూర్తి..

# కారణం ఎవరు.?

- డిప్యూటీ కమిషనర్ అండదండలు ఫుల్ ఉన్నాయని స్థానికుల ఆరోపణలు
- ఏసీపీ దేవేందర్ పూర్తిగా సహకరించాడంటూ స్థానికుల మండిపాటు
- అవినీతి అక్రమాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న ముషీరాబాద్ సర్కిల్ అధికారులు
- సీజ్ చేసిన భవనాలను తిరిగి నిర్మాణాలు చేస్తే కేసులు పెడతాం, తిరిగి సీజ్ చేస్తాం అంటున్న డిసి
- డిప్యూటీ కమిషనర్ ఆదేశాలను ఆయనే పాటిస్తారా.? బేఖాతర్ చేస్తారా.?
- ముషీరాబాద్ సర్కిల్ అవినీతిలో ఉన్నత అధికారులకు వాటాలు ఉన్నాయా.?

ముషీరాబాద్(ప్రశ్న న్యూస్) ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అధికారుల సహాయ సహకారాలు పూర్తిగా ఉండడంతో సీజ్ చేసిన భవనాలు తిరిగి యధావిధిగా నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవాలు చేసుకోవడం చూస్తుంటే ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య




ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సీజ్ చేశారు, లంచాలు తీసుకోని

వదిలేసారా.?

ముషీరాబాద్ దయారా మార్కెట్ వద్ద సీజ్ చేసిన భవనం లో జరుగుతున్న నిర్మాణ పనులు

04 Dec 2025 | Prajaprashna Epaper | Page 8

ఎంత భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చని సామాజిక కార్యకర్త నాగరాజు ఆరోపించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం ఒక భవనాన్ని సీజ్ చేసిన తర్వాత అక్రమ నిర్మాణదారుడు సీజ్ చేసిన ఫ్లెక్సీని బ్యాండ్లను తొలగించి అక్రమ నిర్మాణ పనులు దర్జాగా పూర్తిచేసుకోని నిబంధనలకు విరుద్ధంగా స్టిల్ 2 రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనం నిర్మించడంతోపాటు స్టిల్ట్ లో దుకాణం ఏర్పాటు చేసుకోవడం అక్రమ అంతస్తులను పూర్తి చేసుకోవడం వెనుక డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు, ఏసిపి దేవేందర్, హస్తం ఉందని భారీగా లంచాలు తీసుకొని ఈ అధికారులు సహకరించారని నాగరాజు ఆరోపించారు. మున్సిపల్ చట్టాన్ని విరుద్ధంగా అధికారుల వ్యవహారం ఉందని జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయాన్ని అధికారులు గండి కొట్టి తమ జేబుల్లోకి వేసుకొని ప్రభుత్వానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీజ్ తొలగించి దర్జాగా నిర్మాణ పనులు పూర్తి..

ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాల్సిందే. ఏ ఒక్కరు వాటిని అతిక్రమించిన నేరం కింద పలకరించబడుతుంది మరి అధికారులే నిబంధనలను కాలికి వదిలేస్తే పరిస్థితి ఏంటి.? ప్రభుత్వ పాలన సాగుతోందా.? లేక అధికారుల సొంత పాలన సాగుతోందా.? అన్నది ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రశ్నార్థకంగా మారింది.

అక్రమ నిర్మాణాన్ని అధికారులు సీజ్ చేసిన తర్వాత ఫ్లెక్సీలను అక్రమ నిర్మాణదారుడు తొలగించి ఏకంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం వెనక డిప్యూటీ కమిషనర్ హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దయారా మార్కెట్ లోని పక్కింటి నెంబర్1-7-540 లో అక్రమంగా 5 అంతస్తుల భారీ భవనం నిర్మించడంతోపాటు స్టిల్ట్ లో వ్యాపారం కోసం షట్టర్ ఏర్పాటు చేశారని ఈ విషయం డిప్యూటీ కమిషనర్ దృష్టికి, ఏసీపీ దృష్టికి తీసుకువెళ్లిన, పత్రికలో కథనం వచ్చిన అసలు చర్యలు తీసుకోకపోవడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది అవినీతి అధికారులు ఇలా ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేయడంతో పాటు అక్రమాలకు సహకరించడం వల్లనే ప్రభుత్వం ఆర్థికంగా నష్టపోతుందన్న విమర్శలు ఉన్నాయి.

## మున్సిపల్ చట్టం అంటే అధికారులకు లెక్క లేదా.?

జిహెచ్ఎంసిలో కొంతమంది అవినీతి అధికారులతో పూర్తిగా బ్రస్టు పెట్టిపోయింది, అవినీతిలో కూరుకుపోయింది. జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడంతో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది బాగా అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అయిన ఉన్నత అధికారులు, జిహెచ్ఎంసి కమిషనర్, విజిలెన్స్ విభాగం పట్టించుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. మంత్రులు ఉన్న చర్యలు తీసుకోవడంలో సున్నా అన్నట్లుగా మారింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరిస్థితి. అధికారుల అవినీతిని కట్టడి చేయకపోవడంతో ప్రభుత్వ శాఖలలో అవినీతి అక్రమాలు చెలరేగిపోతున్నాయి. ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క అధికారి లక్షలలో లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలు చేయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోవడంలేదని పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే ఎంత భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చని ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ క్రిష్టయ్య అసలు ఎన్నిసార్లు ఫోన్ ఎత్తిన ఎత్తరని ఈ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులా.? ప్రైవేటు ఉద్యోగులా.? అర్థం



కాని పరిస్థితి నెలకొన్నది. బాధ్యతరాహిత్యంతో ఈ అధికారులు విధులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇందుకు జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు ఆరోపించారు.

## వివరణకే పరిమితమా చర్యలు ఉంటాయా.?



జిహెచ్ఎంసిలో అధికారులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి. చెప్పేది నీతి సూత్రాలు చేసిన అవినీతి దందాలు అన్నట్లుగా మారింది పరిస్థితి. ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో సీజ్ చేసిన భవనాలలో తిరిగి నిర్మాణాలు చేస్తే కేసులు పెడతామని డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి పలుసార్లు అనడం తప్ప ఇప్పటివరకు చేసిన దాఖలాలు లేవని ఆయన పేరుతోనే భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆయన దృష్టికి తీసుకెళ్తే రిపోర్టర్లని అసభ్య పదజాలంతో అధికారి అని మర్చిపోయి తిట్టడం తప్ప చర్యలు తీసుకునే ఉద్యోగ బాధ్యత లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కేసులు పెడతాం మళ్లీ కేసులు పెడతాం అని చెప్పడానికి పరిమితమయ్యారా.? లేక డిసి నిజాయితీగా డ్యూటీ చేసి చూపిస్తారా వేచి చూద్దాం.

## కేసు పెడతాం,మళ్లీ సీజ్ చేస్తాం: డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి

జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన భవనాలను ఎవరైనా తిరిగి నిర్మాణ పనులు చేస్తే వాళ్లపైన పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేస్తామని దానితోపాటు భవనాన్ని పూర్తిగా సీజ్ చేస్తామని డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి హెచ్చరించారు.

# విశాఖలో నేవీ మారథాన్ జోష్

- 18 వేల మంది రన్నర్లతో తీరంలో సందడి



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖపట్నం నగరంలోని బీచ్ రోడ్డులో ఆదివారం ఉదయం వైజాగ్ నేవీ మారథాన్ 2025 అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ మారథాన్‌లో సుమారు 18 వేల మంది రన్నర్లు పాల్గొన్నారు. 17 దేశాలకు చెందిన విదేశీ అథ్లెట్లు కూడా ఈ పరుగులో పాల్గొనడం విశేషం. మొత్తం 42కే, 21కే, 10కే, 5కే విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు. తూర్పు నౌకాదళాధిపతి సంజయ్ బల్లా 42కే ఫుల్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించగా, ఆయన సతీమణి ప్రియా బల్లా 21కే రన్‌ను ప్రారంభించారు. 10కే పరుగును జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, 5కే పరుగును నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. మారథాన్ నేపథ్యంలో బీచ్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించి, పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. విశాఖ ఖ్యాతిని మరింత పెంచేలా నేవీ మారథాన్ నిర్వహిస్తున్న తూర్పు నౌకాదళాన్ని అభినందించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, ఇది 10వ వైజాగ్ నేవీ మారథాన్ అని, కేవలం 5కే పరుగులోనే పదివేల మంది పాల్గొనడం హర్షణీయమని తెలిపారు. ఇలాంటి ఈవెంట్ల ద్వారా నగరంలో ఫిట్‌నెస్ సంస్కృతి పెరుగుతుందని, దేశంలోనే విశాఖ ఫిట్‌నెస్‌కు రాజధానిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మారథాన్ విశాఖ నగరానికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు.

# ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి.. మా వాటికి అనుమతులివ్వండి

- సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును తక్షణమే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లకుండా కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సహా ఇతర సంస్థలను నియంత్రించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి కార్యదర్శి వి.ఎల్.కాంతారావుకు లేఖ రాశారు. పాత పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకే పేరు మార్చి, డీపీఆర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. వరద నీటిపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయని గుర్తుచేశారు. ఈ అంశంపై రేపు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి ప్రతిగా తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని ఏపీ ప్రభుత్వం కేవియట్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఒకవైపు ఏపీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూనే, తమ రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరింది. మైనర్ ఇరిగేషన్ కింద ఆదా చేసిన 45 టీఎంసీల నీటితో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు భూసేకరణ చేపట్టడాన్ని నిలువరించాలని కోరింది. వీటితో పాటు సమ్మక్కసాగర్ డీపీఆర్‌కు తుది అనుమతులు, ప్రాణహిత-చేవెళ్ల, సీతారామ, ముక్తేశ్వర్ వంటి పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విన్నవించింది.

# తలసాని ఇలాకాలో అక్రమ నిర్మాణాల జోరు

- ఇద్దరి ప్రజాప్రతినిధుల పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు ప్రజాప్రతినిధుల అండ ఉందా.? లేదా.?
- సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణం చేయాలంటే అధికారుల ఆశీర్వాదం కంపల్సరీ.?
- బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేరా.?
- రాజకీయ నాయకుల పేరుతో రెసిడెన్షియల్ అనుమతులు, కమర్షియల్ నిర్మాణాలు
- ప్రభుత్వానికి కోట్లలో నష్టం తెస్తున్న బేగంపేట సర్కిల్
- ఇంత అవినీతి జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడం కమిషనర్ కర్ణన్ నిర్లక్ష్యమా.?

సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. ఈ సర్కిల్ పూర్తిగా కమర్షియల్ ప్రాంతంలో ఉండడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కొక్క అక్రమ నిర్మాణం వద్ద అధికారులు లక్షలు దండుకుంటారు అంటే అతిశయోక్తి కాదేమో అని స్థానికుల నమ్మకం. వీటి వెనకాల స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఇలా చెప్పుకుంటూ పోతే గల్లీ లీడర్ పేరు చెప్పి కూడా అక్రమ నిర్మాణాలను చేయిస్తారు అధికారులు. ప్రజాప్రతినిధుల పేరుతో వేలుస్తున్న అక్రమ నిర్మాణాలు నిజానికి ప్రజాప్రతినిధులకు తెలిసే వెలుస్తున్నాయా.? లేక వాళ్ళ చెంచాలు చేయిస్తున్నారా.? కోట్లకు పడగలెత్తిన ప్రజాప్రతినిధులు బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అండగా ఉండి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారా.? అన్నది స్థానికులకు అంతు చిక్కని ప్రశ్నగా మారుతుంది.

## ఇద్దరు ప్రజా ప్రతినిధుల పేరుతో..

బేగంపేట సర్కిల్ పరిధిలో ఇద్దరి ప్రజా ప్రతినిధుల పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తాయి. ఎక్కడ అక్రమ నిర్మాణం జరుగుతుందన్న ఏదో ఒక ప్రజాప్రతినిధి పేరు చెప్పి వాళ్ళ అనుచరుడిని లేదా వాళ్ళ అన్నని, వాళ్ల తమ్ముడిని, వాళ్ల కొడుకుని, వాళ్ల బినామీని అంటూ ఇలా ఇద్దరి ప్రజాప్రతినిధుల మధ్య బేగంపేట సర్కిల్ అక్రమ నిర్మాణాల సర్కిల్ గా మారింది. బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమాలు ఎంత తీవ్ర స్థాయికి చేరాయి అంటే ప్రభుత్వ లీజ్ ల్యాండ్ స్థలాలలో ఏకంగా భారీ భవనాలు ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం ప్రజాప్రతినిధుల పేరుతో వెలిసాయి అంటే ఒక్కొక్క అధికారికి ఎన్ని లక్షలలో లంచాలు అందాయో అర్థం చేసుకోవచ్చు. బేగంపేట సర్కిల్ అంటేనే జోనల్, డిప్యూటీ కమిషనర్లకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి బంగారి బాతు గా మారిందన్న విమర్శలు ఉన్నాయి.




## లంచాలు ఇస్తే సై సై అంటున్న అధికారులు..

బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు సెక్షన్ ఆఫీసర్లు ఏసిపి డిప్యూటీ కమిషనర్ ఇలా ప్రతి సిబ్బంది, అధికారి అక్రమ నిర్మాణాలకు పచ్చ జెండా ఊపడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అనుమతులు రెండు అంతస్తులకు తీసుకొని అక్రమ సెల్లార్లు, ఐదు, ఆరు అంతస్తులు నిర్మించడం ఇక్కడ సహజంగా మారింది. రెసిడెన్షియల్ అనుమతులు తో భారీ కమర్షియల్ భవనాలు నిర్మించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు వాటికి వత్తాసు పలకడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అందులో భాగంగా ఆవులమంద బస్తీలో ఎదురింటి నెంబర్ 3%-2-% 36 వద్ద రెండు భారీ అక్రమ నిర్మాణాలు జరగడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే స్థానికు ప్రజా ప్రతినిధుల పేరు చెబుతున్నారని చర్యలు తీసుకోవడం లేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అక్రమ నిర్మాణం ఐదు అంతస్తుల వరకు నిర్మాణం చేస్తుంటే ఇప్పటివరకు నోటీసులు ఇవ్వలేదంటే ఒక్కొక్క అధికారికి ఎంత భారీ స్థాయిలో లంచాలు అందాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు మండిపడుతున్నారు.

## చర్యలు తీసుకుంటారా.? నాయకుల పేర్లతో జై అంటారా.?

బేగంపేట సర్కిల్ పరిధిలో వెలుస్తున్న భారీ అక్రమ నిర్మాణాలను గత ఏసిపి సుస్మిత ప్రోత్సహించి భారీగా సొమ్ము చేసుకుందని స్థానిక నేత ఒకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో అవినీతికితో ఒక్కొక్క అసిస్టెంట్ సిటీ ప్లానర్ కోట్లకు పడగలేత్తారన్న విమర్శలు ఉన్నాయి. దానికి తోడు బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలలో లక్షలు లక్షలు వసూలు చేస్తున్నారని గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన చైన్ మెన్లు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. ఒక్కొక్క చైన్ మెన్ దాదాపు 50 కోట్ల పైన



అక్రమస్తులు సంపాదించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరి దీనిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఇప్పటివరకు డ్యూటీ చేయలేదా.? అవినీతి అధికారుల, సిబ్బంది పని పట్టలేదా.? దానికి తోడు ఏసీబీ అధికారులు కూడా దాడులు చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఏది ఏమైనా అవినీతి అక్రమాలను ప్రభుత్వమే పెంచి పోషిస్తుందన్న ఆరోపణలకు బలం చేకూరుతోంది. బేగంపేట సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించిన, నిర్వహిస్తున్న సిబ్బంది అధికారుల అవినీతిపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తే భారీ తిమింగాలాలు దొరకక తప్పవని స్థానికులు కోరుతున్నారు మరి ఏసీబీ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588